News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

# CK NEWS
చంద్ర కాంత్
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 02 | సంచిక :169 | ఖమ్మం | మంగళవారం, ఆగస్టు 6, 2024 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad



# బంగ్లా అల్లకల్లోలం

**బుడిబుడి అడుగులతో అభివృద్ధి దిశగా పయనిస్తున్న చిన్నదేశంలో పెద్ద సంక్షోభం తలెత్తింది. గణనీయమైన జీడీపీతో ప్రపంచ బ్యాంకుసహా అంతర్జాతీయ సంస్థల ప్రశంసలందుకున్న ఆ దేశం ఇప్పుడు అంతులేని ప్రమాదంలో పడింది. రిజర్వేషన్ల వ్యతిరేక ఉద్యమంతో మొదలైన హింస దేశాన్ని అల్లకల్లోలం చేసింది. ప్రజాస్వామ్యయుతంగా ఎన్నికైన ప్రభుత్వం కుప్పకూలింది. దేశం సైన్యం చేతుల్లోకి వెళ్లింది.**

- ప్రధాని షేక్ హసీనా రాజీనామా.. ఆ దేశంలో సైనిక పాలన
- భారత్‌కు చేరిన హసీనా
- ఆమె ఇంటిని లూటీ చేసిన ఆందోళనకారులు
- పార్టీ కార్యాలయానికి నిప్పు
- ప్రభుత్వ కార్యాలయాలపై దాడులు
- రిజర్వేషన్ల వ్యతిరేక హింసతో దేశం అతలాకుతలం
- ఇందిరాగాంధీ సాంస్కృతిక కేంద్రం ధ్వంసం
- గత రెండు రోజుల్లో 300 మంది మృతి

రిజర్వేషన్ల వ్యతిరేక ఆందోళనలతో అట్టుడుకుతున్న బంగ్లాదేశ్ సైనిక పాలకుల చేతుల్లోకి వెళ్లింది. హింసను ఆపడంలో వైఫల్యం చెందిన షేక్ హసీనా ప్రభుత్వం వైదొలగింది. సోమవారం ప్రధాని పదవికి రాజీనామా చేసిన హసీనా దేశం విడిచి భారత్‌కు వచ్చారు. సైనికాధిపతి జనరల్ వకార్–ఉజ్–జమాన్ నేతృత్వంలో తాత్కాలిక ప్రభుత్వం ఏర్పాటైంది. రాజకీయ పార్టీలతో చర్చల అనంతరం ప్రభుత్వ బాధ్యతలను చేపట్టినట్లు జమాన్ ప్రకటించారు. అయితే అఖిలపక్ష సమావేశానికి హసీనాకు చెందిన అవామీ లీగ్ పార్టీ ప్రతినిధులెవరూ హాజరుకాలేదు. 76ఏళ్ల హసీనా బంగ్లాదేశ్‌ను 2009 నుంచి పాలిస్తున్నారు. ఇటీవలే ఆమె వరుసగా నాలుగోసారి దేశ ప్రధానిగా ఎన్నికయ్యారు. మొత్తంగా ఐదుసార్లు ఆమె బంగ్లాదేశ్ ప్రధానిగా బాధ్యతలు చేపట్టారు. హసీనా రాజీనామా చేశారని తెలియగానే వందల మంది వీధుల్లోకి వచ్చి సంబరాలు చేసుకున్నారు.

వివరాలు 2లో..

# సమర్థులకే ప్రోత్సాహం




- ప్రతినెలా 1న 'పేదల సేవలో' కార్యక్రమం
- ప్రతి జిల్లాకు రెండో సంయుక్త కలెక్టర్
- ప్రభుత్వంపై దుష్ప్రచారాన్ని ఖండించండి
- నూతన ఒరవడితో పాలన సాగించండి
- జిల్లా కలెక్టర్ల సదస్సులో సీఎం చంద్రబాబు

### 1995 నాటి చంద్రబాబును చూస్తారు

త్వరలో ఆకస్మిక తనిఖీలకు వస్తున్నా. అంగన్‌వాడీలు తనిఖీ చేస్తా. మురుగు కాల్వలు పరిశీలిస్తా. 1995 నాటి చంద్రబాబును చూస్తారని ఇప్పటికే చెప్పా. అప్పట్లో మంత్రులు కూడా పరుగెత్తేవారు. ఐఏఎస్ అధికారులు కూడా కాల్వల్లో దిగి పరిశీలించాల్సిందే అని చెప్పాం. తర్వాత అంత కఠినంగా వ్యవహరించలేదు. మళ్లీ అలాంటి చంద్రబాబును చూస్తారు.

- చంద్రబాబు

బాగా పనిచేసే జిల్లా కలెక్టర్లను ప్రోత్సహిస్తామని, పాలనలో స్థిరత్వం కోసం అవసరమైతే ఐదారేళ్లు వారినే కొనసాగిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టంచేశారు. సమర్థంగా పనిచేయని వారికి గ్యారంటీ ఇవ్వలేమని పేర్కొన్నారు. 'మా ప్రభుత్వంలో కక్ష సాధింపు చర్యలుండవు. అలాగని తప్పు చేసిన వారిని వదిలిపెట్టం. తప్పు చేసి తప్పించుకుంటామంటే, అది ప్రభుత్వ అసమర్థతే. మళ్లీ తప్పు చేయాలంటే భయపడేంతగా చర్యలుంటాయి' అని హెచ్చరించారు. 'మంత్రులు, కలెక్టర్లు, సీనియర్ కార్యదర్శులు సహా అందరూ క్షేత్రస్థాయిలో పర్యటించాలి. మారుమూల ప్రాంతాలకు వెళ్లాలి. అక్కడ వచ్చే ఆలోచనలే మీ పని విధానంలో మార్పు తెస్తాయి. మీరు ఉత్సాహంగా పని చేస్తామంటే ప్రోత్సహించే నాయకత్వం మీ ముందుంది' అని పేర్కొన్నారు. వెలగపూడి సచివాలయంలో సోమవారం జరిగిన జిల్లా కలెక్టర్ల

వివరాలు 2లో..



# తెలంగాణకు రండి.. పెట్టుబడులు పెట్టండి

## అమెరికా, న్యూజెర్సీలో ప్రవాస భారతీయులతో రేవంత్ రెడ్డి సమావేశం

## ఎన్నారైలు ధైర్యంగా తెలంగాణలో పెట్టుబడులు పెట్టవచ్చునని హామీ

## తెలంగాణ ప్రభుత్వం ఇన్వెస్టర్ ఫ్రెండ్లీగా ఉందన్న ముఖ్యమంత్రి

హైదరాబాద్: తెలంగాణకు అత్యధిక పెట్టుబడులు తీసుకురావడంలో భాగస్వాములు కావాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అమెరికాలోని తెలుగు రాష్ట్రాల ప్రవాసులకు పిలుపునిచ్చారు. సీఎం రెండో రోజు పర్యటనలో భాగంగా న్యూజెర్సీలో జరిగిన ఆత్మీయ సమ్మేళనానికి అధిక సంఖ్యలో ప్రవాసులు తరలివచ్చారు. భారీ ర్యాలీతో ముఖ్యమంత్రికి ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా జరిగిన సభలో రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. 'తెలంగాణ మీ జన్మభూమి. అక్కడ మీరు పెట్టిన ప్రతి పెట్టుబడికి తప్పకుండా ప్రయోజనం ఉంటుంది. అత్యుత్తమ ప్రతిఫలం ఉంటుంది. మన ప్రాంత అభివృద్ధిలో భాగస్వాములైతే అన్నింటికీమించి సంతృప్తి బోనస్‌గా లభిస్తుంది. అంతర్జాతీయ

వివరాలు 2లో..

## రాజకీయ రౌడీయిజాన్ని అణచివేయాలి



తెదేపా ప్రభుత్వ హయాంలో రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటు చేసిన దాదాపు 14 వేల సీసీ కెమెరాలకు సంబంధించిన దృశ్యాలన్నీ 'పై డేటా' సెంటర్‌లో నిక్షిప్తమై ఉన్నప్పటికీ వైకాపా ప్రభుత్వం గత అయిదేళ్లలో వాటిని ఒక్కసారి కూడా వినియోగించుకోలేదని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్నారు.

వివరాలు 2లో..

## 13,326 గ్రామాల్లో ఒకే రోజు గ్రామసభలు



ఉపాధి హామీ పనులపై తీర్మానాలు

5.4 కోట్ల కుళాయి కనెక్షన్లు ఇవ్వబోతున్నాం

చంద్రబాబు అనుభవం నుంచి నేర్చుకుంటా

రాష్ట్రాన్ని వికసిత్ ఆంధ్రప్రదేశ్‌గా మారుద్దాం

కలెక్టర్ల సదస్సులో ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్

వివరాలు 2లో..



## పరిశ్రమలు స్థాపించే వారికి రుణాలు ఇప్పిస్తాం

**ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క**

### పరిశ్రమలుపెడితే రుణాలు ఇప్పిస్తం

### మహిళలను పారిశ్రామికంగా ప్రోత్సహిస్తం

### డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

పరిశ్రమలు స్థాపించడానికి గ్రామీణ యువతను ప్రోత్సహిస్తామని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఇవాళ మధిర నియోజకవర్గంలోని ఎండపల్లి లో ఇండస్ట్రియల్ పార్క్ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యువత పరిశ్రమలు పెట్టేందుకు ముందుకు వస్తే రుణాలు ఇప్పించి, వసతులు కల్పిస్తామన్నారు. వారి అవసరాలు తీర్చే ఏర్పాట్లు చేస్తామన్నారు. డ్వాక్రా మహిళలకు ప్రతి ఏడాది రూ. 20వేల కోట్ల వడ్డీ లేని రుణాలు ఇస్తున్నామన్నారు. ప్రభుత్వమే పరిశ్రమలు, ప్రాజెక్టు రిపోర్టు, బ్యాంకు రుణాలు, మార్కెటింగ్ వసతులు కల్పించి పారిశ్రామిక రంగంలో మహిళలను ప్రోత్సహిస్తుందన్నారు. ఈ కార్యక్రమానికి మధి ర నియోజకవర్గంలో పునాది పడిందదన్నారు. వ్యవసాయంతో పాటు పరిశ్రమలు, సేవా రంగాలను

వివరాలు 2లో..

## నాకు సెక్యూరిటీ తగ్గించారు..

### ఏపీ హైకోర్టులో జగన్ పిటిషన్



- తనకు సీఎం హెూదాలో ఇచ్చే భద్రత కావాలన్న జగన్
- జూన్ 3 నాటికి జగన్ కు 900 మందితో భద్రత ఉండేదన్న న్యాయవాదులు
- ఇప్పుడు కూడా అదే రీతిలో సెక్యూరిటీ కల్పించాలంటూ జగన్ పిటిషన్

వివరాలు 2లో..

## తెలంగాణలో ఉపఎన్నికలు తప్పవు...

## త్వరలో సుప్రీంకోర్టులో పిటిషన్ వేస్తాం



- పార్టీ ఫిరాయింపులపై తమ పార్టీ ఢిల్లీలో న్యాయపోరాటం చేస్తుందని వెల్లడి
- ప్రముఖ న్యాయవాదులతో, రాజ్యాంగ నిపుణులతో సమావేశమైనట్లు వెల్లడి
- తెలంగాణలో రాజ్యాంగస్ఫూర్తిని దెబ్బతీసేలా ఫిరాయింపులు జరుగుతున్నాయని ఆగ్రహం

వివరాలు 2లో..

## కేసీఆర్ కోర్టుకు వెళ్తారా?..

### మేడిగడ్డ డ్యామేజీ కేసులో కోర్టు నోటీసులు

- హరీశ్ రావు, స్మితా సబర్వాల్, రజత్ కుమార్ తో పాటు మరో నలుగురికి
- సెప్టెంబర్ 5న విచారణకు హాజరు కావాలని ఆదేశం
- నాగవెల్లి రాజలింగమూర్తి రివిజన్ పిటిషన్ పై విచారణ

వివరాలు 2లో..



# కేసీఆర్ కోర్టుకు వెళ్తారా?..

## మేడిగడ్డ డ్యామేజీ కేసులో కోర్టు నోటీసులు

**హైదరాబాద్ పెన్ పవర్:** బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ వచ్చే నెల 5న భూపాలపల్లి జిల్లా కోర్టుకు హాజరవుతారా..? లేదా..? అన్నది హాట్ టాపిక్ గా మారింది. మేడిగడ్డ డ్యామేజీపై నాగవెల్లి రాజలింగమూర్తి అనే వ్యక్తి దాఖలు చేసిన రివిజన్ పిటిషన్ పై విచారణ జరిపిన కోర్టు కేసీఆర్, హరీశ్ రావు సహా 8 మందికి నోటీసులు జారీ చేసింది. మేడిగడ్డ బ్యారేజీ డ్యామేజీపై గతేడాది అక్టోబరు 25న స్థానిక పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశానని, ఆ తర్వాత జిల్లా ఎస్పీకి, డీజీపీకి కూడా కంప్లైంట్ చేశానని, ఎఫ్ఐఆర్ నమోదు చేయకపోవడంతో పాటు ఎలాంటి చర్యలు తీసుకోనందున కోర్టును ఆశ్రయించానని నాగవెల్లి రాజలింగమూర్తి ఆ రివిజన్ పిటషన్‌లో పేర్కొన్నారు. మొదట ఫస్ట్ క్లాస్ జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ కోర్టులో పిటిషన్ వేశానని, తన పిటిషన్‌ను కొట్టివేసిందని రాజలింగమూర్తి పేర్కొన్నారు. దీంతో తాను హైకోర్టును ఆశ్రయించానని తెలిపారు. హైకోర్టు.. జిల్లా కోర్టులో రివిజన్ పిటిషన్‌ను దాఖలు చేయాలని సూచించడంతోనే తాను పిటిషన్ వేశానని తెలిపారు.

**తీవ్రవాద శక్తుల ప్రమేయం ఉన్నదా..?**

బ్యారేజీలోని ఏడవ బ్లాకులో పిల్లర్ భూమిలోకి కుంగిపోవడం, పెద్ద శబ్దంతో ఒక పిల్లర్‌కు పగుళ్లు రావడంతో అసిస్టెంట్ ఇంజినీర్ స్థానిక పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారని, తీవ్రవాద శక్తుల ప్రమేయం ఉన్నదనే అనుమానాన్ని వ్యక్తం చేశారని, పోలీసులు కూడా ఐపీసీలోని సెక్షన్ 427 ప్రకారం ఎఫ్ఐఆర్నమోదు చేశారని, మరుసటి రోజే దాన్ని క్లోజ్ చేశారని పిటిషనర్ గుర్తుచేశారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ డిజైన్ మొదలు నిర్మాణంలో నాణ్యతాలోపం, నిర్వహణలో నిర్లక్ష్యం వరకు అప్పటి సీఎం హోదాలో కేసీఆర్, ఇరిగేషన్ మంత్రిగా హరీశ్‌రావు సహా ఒక్కో స్థాయిలో ఒక్కొక్కరు బాధ్యులని పేర్కొన్నారు.

**నోటీసులు అందుకున్నది వీళ్లే**

1. కేసీఆర్ (మాజీ సీఎం)
2. హరీశ్ రావు (మాజీ నీటిపారుదల శాఖ మంత్రి)
3. రజత్ కుమార్ ( ఇరిగేషన్ సెక్రటరీ)
4. స్మితాసబర్వాల్ ( సీఎంవో కార్యదర్శి)
5. హరిరామ్ (ఇంజినీర్ ఇన్ చీఫ్?)
6. శ్రీధర్ ( చీఫ్ ఇంజినీర్)
7. కృష్ణారెడ్డి (మేఘా నిర్మాణ సంస్థ అధినేత)
8. ఎల్ అండ్ టీ ( నిర్మాణ సంస్థ)

# బంగ్లా అల్లకల్లోలం

- మొదటి పేజీ తరువాయి

గత రెండు రోజుల్లో జరిగిన రిజర్వేషన్ల వ్యతిరేక హింసలో 300 మందికిపైగా మరణించడంతో ఆందోళనలు మరింత ప్రజ్వరిల్లాయి. 1971లో దేశ విముక్తి కోసం పోరాడిన వారి పిల్లలకు ప్రభుత్వ ఉద్యోగాల్లో ఇస్తున్న 30శాతం రిజర్వేషన్లపై ఈ ఆందోళనలు ప్రారంభమయ్యాయి.

**ఇంట్లోకి చొరబడి..**

ప్రధాని పదవి నుంచి షేక్ హసీనా 45 నిమిషాల్లో వైదొలగాల్సిందేనని సైన్యం ఇచ్చిన అల్టిమేటంకు ఆమె తలొగ్గారు. దేశం విడిచి వెళ్లిపోయారు. ఆ వెంటనే ఆమె అధికారిక నివాసంపై వందల మంది ఆందోళనకారులు దాడి చేశారు. 'గణభవన్'లోని సామగ్రినంతా ఎత్తుకెళ్లారు. కొంత మంది కుర్చీలను, సోఫాలను ఎత్తుకెళ్లడం సీసీ టీవీల్లో కనిపించింది. ధన్‌మోండీలోని అవామీ లీగ్ పార్టీ కార్యాలయానికి ఆందోళనకారులు నిప్పు పెట్టారు. హోం మంత్రి అసదుజ్జమాన్ ఖాన్ ఇంటిని ధ్వంసం చేశారు. హసీనా తండ్రి ముజిబుర్ రెహ్మాన్ విగ్రహాన్ని సుత్తులతో కూల్చేశారు. ఢాకాలోని ఇందిరా గాంధీ సాంస్కృతిక కేంద్రాన్ని ఆందోళనకారులు ధ్వంసం చేశారు. మ్యూజియం ఉన్న బంగబంధు భవన్‌కు నిప్పు పెట్టారు. నాలుగు ఆలయాలకు స్వల్ప నష్టం జరిగింది. హసీనా భర్త వాజెద్ మియా ఇంటినీ ఆందోళనకారులు ధ్వంసం చేశారు. ఢాకా రోడ్లపై ఎక్కడ చూసినా ధ్వంసమైన వాహనాలే కనిపించాయి. మిగిలిన ప్రాంతాల్లోని పోలీసు కార్యాలయాలకూ ఆందోళనకారులు నిప్పు పెట్టారు. ఢాకాలోని పోలీసు ప్రధాన కార్యాలయంపైనా దాడి జరిగింది.

**45 నిమిషాల సమయం**

ఆందోళనలు హింసాత్మక రూపు దాల్చడంతో రాజీనామా చేయాలంటూ సైన్యం హసీనాకు 45 నిమిషాల సమయాన్ని ఇచ్చింది. దీంతో ప్రజలనుద్దేశించి ప్రసంగించాక రాజీనామా చేయాలనుకున్న ఆమె వెంటనే వైదొలగి భారత్ బాట పట్టారు. గాజియాబాద్‌లోని హిండన్ విమానాశ్రయానికి సీ-130జే సైనిక విమానంలో చేరుకున్న ఆమె లండన్‌కు వెళ్లేందుకు సిద్ధమయ్యారని సమాచారం. అయితే సోమవారం రాత్రి ఆమె లండన్ వెళ్లే అవకాశం లేదని తెలుస్తోంది. రహస్య ప్రదేశంలో ఉన్నారు. హసీనా వెంట ఆమె సోదరి షేక్ రెహానా ఉన్నారు. దిల్లీలో ఉన్న తన కుమార్తె సైమా వాజెద్‌ను హసీనా కలుసుకునే అవకాశం ఉంది. రహస్య ప్రదేశంలో ఉన్న హసీనాను జాతీయ భద్రతా సలహాదారు అజీత్ దోభాల్ కలిశారు. బంగ్లాదేశ్ విషయంలో భారత్ వైఖరిని ఆమెకు వివరించారు. .

# సమర్థులకే ప్రోత్సాహం

- మొదటి పేజీ తరువాయి

సదస్సులో ముఖ్యమంత్రి కీలకోపన్యాసం చేశారు. 'ప్రతి నెలా ఒకటో తేదీన 'పేదల సేవలో' అనే కార్యక్రమం కింద అనుసంధానం కావాలి. పేదల పరిస్థితిని అర్థం చేసుకోవాలి. ఏం చేస్తే పేదరికం పోతుందో ఆలోచించాలి. ఆర్థిక అంశాలతో సంబంధం లేని వాటిని పూర్తిచేయాలి' అని సూచించారు. ప్రతి జిల్లాకు రెండో సంయుక్త కలెక్టర్‌ను కేటాయిస్తామని, మూడు నెలలకోసారి కలెక్టర్ల సదస్సు ఏర్పాటు చేసి సమీక్షించుకుందామని చెప్పారు. రోజులు, గంటల తరబడి సమావేశాలుండవని పేర్కొన్నారు. చంద్రబాబు ప్రసంగంలోని కీలకాంశాలు ఆయన మాటల్లోనే..

**సైరన్ల మోత వద్దు**

హంగూ, ఆర్భాటాల్లేకుండా సమర్థంగా పాలన సాగాలి. ముఖ్యమంత్రి పర్యటన అంటే చెట్లు కొట్టడం, రెడ్ కార్పెట్లు వేయడం, పరదాలు కట్టడం, మనుషుల్ని బలవంతంగా తెచ్చి సభల్లో నిలబెట్టడం, ట్రాఫిక్ నిలిపేయడం వంటి చర్యలు సరికాదు. మనకు హోదా ఇచ్చింది ప్రజల్ని ఇబ్బంది పెట్టడానికి కాదు. కలెక్టర్ల ప్రయాణాల్లోనూ వాహనాలు నిలిపేయడం, సైరన్లు పెట్టడం చేయొద్దు. ఎమ్మెల్యేలు కూడా వాహనాలకు సైరన్ పెట్టారు. దీంతో తెలియకుండానే ప్రజావ్యతిరేకతను మూటగట్టుకుంటారు. పెద్దపెద్ద సభలు పెట్టొద్దు. ఐదేళ్ల క్రితం ప్రజావేదిక కేంద్రంగా కలెక్టర్ల సమావేశం పెట్టిన అప్పటి ముఖ్యమంత్రి.. ఆ వెంటనే భవనం కూల్చేయాలని ఆదేశించి విధ్వంసానికి శ్రీకారం చుట్టారు. ఆ తర్వాత ఒక్కసారి కూడా కలెక్టర్ల సదస్సు పెట్టలేదంటే ఆ ప్రభుత్వ పాలనా విధానాన్ని అర్థం చేసుకోవచ్చు.

**తప్పుడు ప్రచారాన్ని ఖండించండి**

బాపట్ల జిల్లా భట్టిప్రోలులో రెండు బృందాల మధ్య గొడవ జరిగి పరస్పరం తోసుకుంటే.. తెదేపా వాళ్లు ఎస్పై చొక్కా పట్టుకున్నారని అభాండాలు వేశారు. అక్కడేం జరగకపోయినా చొక్కా పట్టుకున్నట్లు చిత్రీకరించారు. సామాజిక మాధ్యమాలను దుర్వినియోగం చేస్తూ, దారి తప్పినప్పుడు వాస్తవాలు చెప్పి, నియంత్రించడం అవసరం. (ఈ సందర్భంగా భట్టిప్రోలులో ఘటనపై సీఎం వీడియో ప్రదర్శించారు.) రాష్ట్రంలో ఎన్నికల తర్వాత 36మందిని చంపేశారంటూ మాజీ ముఖ్యమంత్రి జగన్ దిల్లీలో ఆందోళన చేశారు. ఆ పేర్లు అడిగితే, ఇవ్వలేదు. రాజకీయ నేతలే పత్రిక, టీవీ ఛానల్ పెట్టుకొని తప్పుడు ప్రచారం చేస్తున్నారు. వీటిని కలెక్టర్లు ఖండించాలి. చేసిన మంచిని చెప్పడం, ప్రజలను చైతన్యం చేయడం, అవాస్తవమైతే సాక్ష్యాధారాలతో చెప్పడం మీ బాధ్యత.

సమస్యల పరిష్కారాన్ని నిబంధనల ఛట్రంలో కాకుండా, మానవతా దృక్పథంతో ఆలోచించాలి. సహోద్యోగులతో మర్యాదగా మాట్లాడాలి. సమర్థంగా పని చేయించుకోవాలి. మీరు చేసే తప్పులు ప్రభుత్వంపై ప్రతిబింబిస్తాయి. సంపద సృష్టించడం, సంక్షేమాన్ని అమలు చేయడమే లక్ష్యంగా కలెక్టర్లు నూతన ఒరవడితో ముందుకెళ్లాలి. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దెబ్బతింది. వీజీఎఫ్ కింద కేంద్రం, రాష్ట్రం సర్దుబాటు చేసే విధానం తెచ్చారు. వాటిని అందిపుచ్చుకోవాలి. నిత్యావసరాల ధరల నియంత్రణ, ద్రవ్యోల్బణం కట్టడి, జీఎస్‌డీపీ తదితర అంశాలపై దృష్టి పెట్టాలి. ఎక్కడికక్కడే వాట్సప్ గ్రూప్‌లు ఏర్పాటు చేసుకోండి. అవసరమైతే ప్రభుత్వానికే ఒక యాప్ తెస్తాం. అందులో కలెక్టర్లు, తహసీల్దార్లకు సందేశాలు ఇవ్వొచ్చు.

**సగం ఫిర్యాదులు భూ సమస్యలపైనే**

నేను ఎక్కడికెళ్లినా పెద్దఎత్తున అర్జీలు వస్తున్నాయి. తెదేపా కార్యాలయానికి వెళ్తే మూడు గంటలపాటు ఏకధాటిగా అర్జీలిచ్చారు. సుమారు ఐదు వేల ఫిర్యాదులొస్తే.. సగం భూ సమస్యలపైనే. ఇది ఎవరి తప్పు? ఇంతలా విధ్వంసం, భూ కబ్జాలు, 22ఏను దుర్వినియోగం చేయడం నా 14 ఏళ్లలో పాలనలో ఎప్పుడూ చూడలేదు. ఇప్పుడు ఏ రికార్డు పట్టుకున్నా, అనుమానంతో చూడాల్సిన దుస్థితి. అందుకే మొదటి మంత్రివర్గ సమావేశంలోనే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను రద్దు చేశాం. రీ సర్వే నిలిపివేశాం. భూమిలో పూడ్చే రాళ్లకు విలువైన గెలాక్సీ గ్రానైట్‌ను వాడారు. ఇంకా దానిపై ఫొటోలు! ఎంత దుర్మార్గమైన ఆలోచన? క్షమించరాని నేరం! పట్టాదారు పాసుపుస్తకాలపైనా ఫొటోలు వేసుకున్నారు. వాటన్నిటికి ఫుల్‌స్టాప్ పెట్టాలి.

**దిల్లీలో అంటరానివాళ్లుగా ఏపీ ఐఏఎస్‌లు**

ఏపీకి చెందిన అధికారులంటే నంబర్ వన్ అనే అభిప్రాయం గతంలో దిల్లీలో ఉండేది. ఏపీలో పనిచేసిన వారు ఆర్థిక శాఖ కార్యదర్శులు, ఆర్‌బీఐ గవర్నర్లు, ప్రపంచ బ్యాంకులో కీలక బాధ్యతలు నిర్వర్తించే స్థాయికి ఎదిగారు. ఇప్పుడు ఏపీ ఐఏఎస్ అంటే.. దిల్లీలో అంటరానివాళ్లుగా చూసే పరిస్థితి. ఏమీ చేయలేరని చులకనగా చూస్తున్నారు. ఈ పరిస్థితి మారాలి. ఏపీ పరిపాలనా విభాగం అంటే మళ్లీ నంబర్‌వన్‌గా నిరూపించుకోవాలి. ప్రజాప్రతినిధి వచ్చి వాస్తవాలు మీ దృష్టికి తెచ్చినప్పుడు ఆ సమస్యను పరిష్కరించడం మీ బాధ్యత.

# తెలంగాణకు రండి.. పెట్టుబడులు పెట్టండి

- మొదటి పేజీ తరువాయి

కంపెనీలు (ఎంఎన్‌సీ) రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేలా ప్రోత్సహించండి' అని కోరారు.

**ఉపాధి కల్పన, నైపుణ్యాల వృద్ధికి ప్రాధాన్యం**

"గత సంవత్సరం పీసీసీ అధ్యక్షుని హోదాలో అమెరికా వచ్చా. పదేళ్ల పాటు సాగిన దుష్పరిపాలనకు, విధ్వంసాలకు విముక్తి పలికి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకే మళ్లీ వస్తానని చెప్పా. నేను ఇచ్చిన మాట నిలబెట్టుకున్నా. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని మా ప్రభుత్వం నిలబెట్టుకుంటుంది. రైతులకు ఏకకాలంలో రూ.2 లక్షల రుణమాఫీతో పాటు, పెట్టుబడి రాయితీగా రైతు భరోసా, నిరుద్యోగులకు ఉద్యోగాలు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ.500కు వంట గ్యాస్ సిలిండర్, నిరుపేదలకు 200 యూనిట్ల ఉచిత గృహ విద్యుత్తు, ఉపాధ్యాయులకు పదోన్నతులు, విద్యార్థులకు నాణ్యమైన విద్య పథకాలను అమలు చేశాం. ఇది ప్రారంభం మాత్రమే. భవిష్యత్తు ప్రణాళికలతో మా ప్రభుత్వం ముందుకు వెళుతోంది. మా పరిపాలనపై ఎలాంటి అపోహలు, ఆందోళనలకు తావులేదు. సమ్మిళిత ఆర్థిక వృద్ధిని వేగంగా సాధిస్తాం. కొత్త పారిశ్రామిక విధానాన్ని తీసుకువస్తాం. నిధుల సమీకరణతో పాటు ఎక్కువ మందికి ఉపాధి కల్పన, నైపుణ్యాల వృద్ధికి సమానమైన ప్రాధాన్యమిస్తాం.

ఎన్నికల ముందు మాపై ఎంతో విషప్రచారం జరిగింది. గిట్టని వాళ్లందరూ అసలు కాంగ్రెస్ అధికారంలోకి రాదని అన్నారు. వచ్చినా నిలవదన్నారు. ఇప్పుడు రాష్ట్రంలో అభివృద్ధి మందగిస్తుందంటూ అపోహలు కల్పించేందుకు ప్రయత్నిస్తున్నారు. ఇప్పటికే వాళ్లకు తగిన బుద్ధి చెప్పాం. అబద్ధాలకోరుల మాటలు తప్పని మరోసారి నిరూపిస్తాం. హైదరాబాద్‌ను భారతదేశంలోనే కాదు.. ప్రపంచంలోనే అగ్రగామి నగరంగా అభివృద్ధి చేసేందుకు పోటీ పడతాం" అని సీఎం ప్రకటించారు. మీ నైపుణ్యాలు, ప్రతిభాపాటవాలతో అమెరికాను పటిష్ఠంగా, సంపన్నంగా మార్చారని ప్రవాసులను ముఖ్యమంత్రి అభినందించారు. ఇకపై తెలంగాణకు సేవలు అందించాలని విజ్ఞప్తిచేశారు. రాష్ట్రాన్ని మెట్రో కోర్‌అర్బన్, సెమీ అర్బన్, రూరల్ క్లస్టర్లుగా విభజించి పెట్టుబడులకు ప్రత్యేకమైన వ్యవస్థలను రూపొందిస్తున్నామని చెప్పారు.

**నాలుగో నగరంగా ఫ్యూచర్ సిటీ**

ఈ సందర్భంగా అమెరికాలోని ఈస్ట్ కోస్ట్ ఇండియన్ కమ్యూనిటీకి చెందిన పలువురు ముఖ్యులతో సీఎం మాట్లాడారు. హైదరాబాద్, సికింద్రాబాద్, సైబరాబాద్ తరహాలో నాలుగో నగరంగా ఫ్యూచర్ సిటీని అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు. ప్రపంచస్థాయి మాస్టర్ ప్లాన్‌తో హైదరాబాద్‌ను తీర్చిదిద్దుతామని చెప్పారు. హైదరాబాద్ అభివృద్ధికి కలిసి రావాలని ప్రవాసులకు సీఎం పిలుపునిచ్చారు.

ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేస్తున్న కృషిని ఎన్నారైలు అభినందించారు. హైదరాబాద్ అభివృద్ధికి చేపడుతున్న కార్యక్రమాలను, భవిష్యత్తు ప్రణాళికలను ప్రశంసించారు. తెలంగాణలో పెట్టుబడులు పెట్టాలనే ప్రచారంలో ప్రభుత్వంతో కలిసి పాల్గొంటామని హామీ ఇచ్చారు. అంతకుముందు తెలంగాణ సంస్కృతిని చాటే పాటలు, నృత్యాలతో చిన్నారులు భారీ ప్రదర్శన నిర్వహించారు

**మా కోరిక నెరవేరింది**

ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రికి స్వాగతం పలికిన ఓవర్సీస్ కాంగ్రెస్ పార్టీ అమెరికా అధ్యక్షుడు మొహిందర్‌సింగ్ గిల్జియాన్ మాట్లాడుతూ.. 'మిమ్మల్ని ముఖ్యమంత్రిగా చూడాలన్న మా కోరిక నెరవేరింది. ఇప్పుడు రాహుల్‌గాంధీని భారత ప్రధానిని చేయడానికి మనమందరం కష్టపడాలి' అని పేర్కొన్నారు. సాఫ్ట్‌వేర్, ఫార్మా, వ్యాక్సిన్లు, ఆరోగ్య సంరక్షణ, కృత్రిమ మేధ రంగాల్లో తెలంగాణ కీలకంగా ఎదగాలని ఆకాంక్షించారు.

## 13,326 గ్రామాల్లో ఒకే రోజు గ్రామసభలు

"రాష్ట్ర చరిత్రలో గతంలో ఎవరూ చేయనట్లు ఉపాధి హామీకి సంబంధించి 13,326 పంచాయతీల్లో గ్రామసభలు నిర్వహించి తీర్మానాలు చేస్తున్నాం. ప్రతి గ్రామ పంచాయతీని బలోపేతం చేయడానికి కూటమి ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉంది. సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ కార్యక్రమాన్ని ముందుకు తీసుకువెళ్తాం. ప్రతి గ్రామానికి రక్షిత నీరు అందించేందుకు జల్ జీవన్ మిషన్ పల్స్ సర్వే చేస్తున్నాం. 5.40 కోట్ల కుళాయి కనెక్షన్లు ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నాం" అని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ వెల్లడించారు. గ్రామీణ రోడ్ల మరమ్మతులతో పాటు 4,721 కి.మీ మేర గ్రామీణ రోడ్ల నిర్మాణానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని, గుంటూరు, కర్నూలు, పశ్చిమగోదావరి జిల్లాల్లో అటవీ ప్రాంతాన్ని పెంచుతామని, అటవీ సంరక్షణ చర్యలు తీసుకుంటామని అన్నారు. వెలగపూడి సచివాలయంలో సోమవారం ఆయన కలెక్టర్ల సదస్సులో మాట్లాడారు.

# పరిశ్రమలు స్థాపించే వారికి రుణాలు ఇప్పిస్తాం

- మొదటి పేజీ తరువాయి

అభివృద్ధి జరిగితేనే సమగ్ర అభివృద్ధి సాధిస్తామన్నారు. బ్యాంకుల నుంచి సకాలంలో రుణాలు ఇప్పించి వ్యాపారులను తమ ప్రభుత్వం ప్రోత్సహిస్తుందన్నారు. మధిరలో ఇండస్ట్రియల్ పార్క్ కు రూ. 44 కోట్ల నిధులు కేటాయించామన్నారు. వెంటనే టెండర్లు పిలిచి వేగంగా పనులు ప్రారంభించాలన్నారు. ఇండస్ట్రియల్ పార్క్ రాష్ట్రానికి రోల్ మోడల్ గా ఉండాలన్నారు. పార్కులో తక్కువ ధరలకే ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు ప్లాట్లు కేటాయిస్తామన్నారు. ప్లాట్ల కేటాయింపులో ఎస్సీ, ఎస్టీ, బీసీల తోపాటు మహిళలకు రిజర్వేషన్లు పాటిస్తామన్నారు. సమాజంలోని అన్ని వర్గాలను ప్రోత్సహించాలన్నదే తమ ప్రభుత్వ ఉద్దేశమన్నారు. మధిర చుట్టూ బైపాస్ రోడ్లు నిర్మిస్తామన్నారు.

## తెలంగాణలో ఉపఎన్నికలు తప్పవు...

## త్వరలో సుప్రీంకోర్టులో పిటిషన్ వేస్తాం

తెలంగాణలో ఉపఎన్నికలు తప్పవని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ జోస్యం చెప్పారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు తప్పదన్నారు. పార్టీ ఫిరాయింపులపై తమ పార్టీ ఢిల్లీలో న్యాయపోరాటం చేస్తుందన్నారు. రాజ్యాంగ నిపుణులతో పార్టీ సీనియర్ ప్రతినిధుల బృందం సమావేశమైనట్లు తెలిపారు. త్వరలో సుప్రీంకోర్టులో పార్టీ తరపున పిటిషన్ వేస్తామన్నారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలకు ప్రజాక్షేత్రంలో బుద్ధి చెబుతామని హెచ్చరించారు. ఈ మేరకు ఆయన సోమవారం ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. పార్టీ మారిన ఎమ్మెల్యేల అనర్హత విషయంలో న్యాయపరమైన చర్యలు తీసుకునేందుకు బీఆర్ఎస్ ప్రయత్నాలు ముమ్మరం చేసిందని ఆ ట్వీట్‌లో పేర్కొన్నారు. ఢిల్లీలోని పలువురు ప్రముఖ న్యాయ కోవిదులతో తన ఆధ్వర్యంలో పార్టీ బృందం చర్చలు జరిపిందన్నారు. అటు రాజ్యాంగ నిపుణులతోనూ ఈ రోజు పార్టీ ప్రతినిధి బృందం సమావేశమైందని వెల్లడించారు. ఇప్పటికే పార్టీ ఫిరాయింపుల విషయంలో మణిపూర్‌కు సంబంధించి సుప్రీంకోర్టు పలు తీర్పులు ఇచ్చిందని రాజ్యాంగ నిపుణులు ఆర్యమా సుందరం తమ పార్టీ బృందానికి తెలిపారని వెల్లడించారు. గతంలో మాదిరిగా అనర్హత వేటు విషయంలో సుదీర్ఘ కాలం పాటు నిర్ణయం తీసుకోకుండా స్పీకర్ ఈ అంశాన్ని నాన్చలేరన్నారు. ఈ సందర్భంగా ముగ్గురు ఎమ్మెల్యేల అనర్హత వేటుకు సంబంధించి హైకోర్టులో వేసిన పిటిషన్‌తో పాటు, పార్టీ మారిన ఎమ్మెల్యేల పైనా స్పీకర్‌కు చేసిన ఫిర్యాదు విషయాన్ని, వాటికి సంబంధించిన పత్రాలను న్యాయ నిపుణులకు బీఆర్ఎస్ నేతలు అందించారు. ఈ విషయంలో ప్రస్తుతం సుప్రీంకోర్టు మార్గదర్శకాలు స్పష్టంగా ఉన్నందున హైకోర్టు కూడా ఎక్కువ కాలం వాయిదా వేసే అవకాశం ఉండదని న్యాయ నిపుణులు వెల్లడించారు. హైకోర్టు నిర్ణయం త్వరగా ప్రకటించకుంటే సుప్రీంకోర్టుకు వెళ్లే అవకాశం ఉందన్నారు. సుప్రీంకోర్టు తీర్పులతో పాటు న్యాయకోవిదులు, రాజ్యాంగ నిపుణులు చెబుతున్న

సలహాలు, సూచనల మేరకు న్యాయపోరాటం కొనసాగిస్తామని కేటీఆర్ స్పష్టం చేశారు. త్వరలోనే సుప్రీంకోర్టును ఆశ్రయిస్తామన్నారు. హైకోర్టు లేదా సుప్రీంకోర్టు ద్వారా నెల రోజుల్లో పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు అంశం తేలిపోతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ఒకవైపు జాతీయస్థాయిలో పార్టీ ఫిరాయింపుల పైన సుద్దపూస ముచ్చట్లు చెబుతూ తెలంగాణ రాష్ట్రంలో రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీసేలా కాంగ్రెస్ పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహిస్తోందని కేటీఆర్ మండిపడ్డారు. త్వరలో కోర్టుల సహాయంతో కాంగ్రెస్‌కు సరైన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు.

## యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ చైర్మన్‌గా ఆనంద్ మహీంద్రా

- మొదటి పేజీ తరువాయి

యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ చైర్మన్‌గా ఆనంద్ మహీంద్ర పేరును తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. న్యూ యార్క్‌లో ఎన్నారైల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... యువ తలో నైపుణ్యతను పెంపొందించడం కోసం తమ ప్రభుత్వం కొత్త యూనివర్సిటీని తీసుకువచ్చిందన్నారు. ఇది పీపీపీ మోడల్‌లో ఉంటుందన్నారు. ఈ యూనివర్సిటీకి చైర్మన్‌గా ఉండాలని తాను ఆనంద్ మహేంద్రకు విజ్ఞప్తి చేశానన్నారు. ఆయన రెండు రోజుల్లో స్కిల్స్ యూనివర్సిటీ చైర్మన్‌గా బాధ్యతలు తీసుకునే అవకాశం ఉందన్నారు. ఈ నెల 1న ముచ్చర్లలో స్కిల్స్ యూనివర్సిటీకి సీఎం శంకుస్థాపన చేశారు.

**పెట్టుబడుల కోసమే ఇక్కడకు వచ్చా**

పెట్టుబడుల సమీకరణ కోసమే ఈ రోజు న్యూయార్క్ పర్యటనకు వచ్చానన్నారు. హైదరాబాద్ నగరానికి ప్రపంచస్థాయి ఐటీ సంస్థలు వచ్చాయన్నారు. అధికారంలో టీడీపీ ఉన్నా, కాంగ్రెస్ ఉన్నా, మరో పార్టీ ఉన్నా హైదరాబాద్ నగరాన్ని అభివృద్ధి చేయడానికి ప్రణాళికలు రచించి ముందుకు సాగుతున్నామన్నారు. ఔటర్ రింగ్ రోడ్డు, ఇంటర్నేషల్ ఎయిర్ పోర్ట్, హైటెక్ సిటీ నిర్మించామన్నారు. 159 కిలోమీటర్ల ఔటర్ రింగ్ రోడ్డు వస్తేనే ఇంత అభివృద్ధి జరిగిందంటే... ఈరోజు 250 కిలో మీటర్లతో రీజినల్ రింగ్ రోడ్డు నిర్మిస్తున్నామన్నారు.

హైదరాబాద్ నగరానికి ఔటర్ రింగ్ రోడ్డు మణిహారం అయితే, రీజినల్ రింగ్ రోడ్డు వడ్డాణం అవుతుందని వ్యాఖ్యానించారు. రీజినల్ రింగ్ రోడ్డు నుంచి తెలంగాణ సరిహద్దుల వరకు రూరల్ రీజియన్‌గా మూడు లేయర్ల కింద అభివృద్ధి చేసేలా, మెగా మాస్టర్ ప్లాన్‌తో ముందుకు సాగుతున్నామన్నారు. ప్రపంచంలో చాలామంది వైద్యం కోసం మన దేశానికి, మన రాష్ట్రానికి వస్తున్నారన్నారు.

## నాకు సెక్యూరిటి తగ్గించారు..

తనకు వ్యక్తిగత భద్రత తగ్గించారంటూ వైసీపీ అధినేత జగన్ ఏపీ హైకోర్టును ఆశ్రయించారు. తనకు ముఖ్యమంత్రిగా ఉన్నప్పటి సెక్యూరిటీని కొనసాగించేలా ఆదేశాలు ఇవ్వాలంటూ జగన్ పిటిషన్ దాఖలు చేశారు. కూటమి ప్రభుత్వం ఏకపక్షంగా తన భద్రతను తొలగించిందని, తనను అంతమొందించే లక్ష్యంతోనే ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారని జగన్ తన పిటిషన్ లో ఆరోపించారు. తనకు ప్రాణహాని ఉన్న విషయాన్ని పరిశీలించకుండానే ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకోవడం తగదని పేర్కొన్నారు. అయితే, జగన్ కు భద్రత తగ్గించారన్న వాదనలను పోలీసు శాఖ, రాష్ట్ర ప్రభుత్వం కొట్టిపారేశాయి. నిబంధన మేరకే జగన్ కు భద్రత కేటాయించామని ప్రభుత్వ వర్గాలు స్పష్టం చేశాయి. జగన్ కు జడ్ ప్లస్ సెక్యూరిటీ కొనసాగుతుందని తెలిపాయి. ముఖ్యమంత్రి హోదాలో ఉన్నప్పుడు అదనంగా కల్పించే భద్రతనే ఇప్పుడు తగ్గించామని పోలీసు శాఖ వెల్లడించింది. జగన్ కు ఇప్పుడు సీఎం హోదా భద్రత ఇవ్వడం కుదరదని అధికారులు తేల్చిచెప్పారు. కాగా, జూన్ 3వ తేదీ నాటికి తనకు 900 మంది పోలీసులతో భద్రత ఉండేదని, ఇప్పుడు కూడా అదే భద్రత కావాలని జగన్ తరఫు న్యాయవాదులు పేర్కొన్నారు. జగన్ కు కేటాయించిన బుల్లెట్ ప్రూఫ్ వాహనం కూడా సరిగా లేదని తెలిపారు.

## రాజకీయ రౌడీయిజాన్ని అణచివేయాలి

- మొదటి పేజీ తరువాయి

ఆ డేటాను పోలీసులకు యాక్సెస్‌లో లేకుండా చేసిన ఘనత గత ప్రభుత్వం సొంతమని తెలిపారు. కెమెరాల్లో నిక్షిప్తమైన డేటాను ఎస్పీలు, కలెక్టర్లకు పంపించేందుకు వీలుగా తాము అప్పట్లోనే ప్రత్యేక సాఫ్ట్‌వేర్ సిద్ధం చేశామని, కనీసం దానిని జిల్లాలకు కూడా ఇవ్వలేదని అన్నారు. కలెక్టర్ల సదస్సులో భాగంగా సోమవారం చంద్రబాబు శాంతిభద్రతలపై కలెక్టర్లు, ఎస్పీలతో సమీక్ష నిర్వహించారు. తొలుత డీజీపీ ద్వారకా తిరుమలరావు పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ఇస్తూ సీసీ కెమెరాలు పనిచేయట్లేదని చెప్పగా చంద్రబాబు జోక్యం చేసుకుని ఈ మేరకు వ్యాఖ్యానించారు. 'గత ఐదేళ్లలో పోలీసులు తప్పుడు కేసులు పెట్టటానికే పరిమితమయ్యారు. క్రిమినల్స్‌ను మాత్రం పట్టుకోలేదు. చివరికి ఇప్పుడు డీజీపీకి కూడా సరైన సమాచారమిచ్చే పరిస్థితి లేదు' అని పేర్కొన్నారు. 'నేను తప్పు చేయను. తప్పు చేసినవారిని వదిలిపెట్టను' అని ఆయన వ్యాఖ్యానించారు. గత ఐదేళ్లలో నేరాలకు పాల్పడినవారి తప్పుల్ని వెలికి తీసి శిక్షిస్తాం. వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటాం. గత ఐదేళ్లలో రాష్ట్రంలో పొలిటికల్ రౌడీయిజం పెరిగింది. వారిని ఎప్పటికప్పుడు కనిపెట్టి అణచివేయాలి' అని సూచించారు.

## మరణించిన వ్యక్తి కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు



సీ కే న్యూస్ చేగుంట 06 రిపోటర్ ( కొండి శ్రీనివాస్ )చేగుంట మండలం ఇబ్రహీంపూర్ గ్రామంలో ఇటీవల మరణించిన చౌదరి బాలనర్సయ్య కుటుంబాన్ని పరామర్శించి దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ చేగుంట మండల అధ్యక్షుడు వడ్ల నవీన్ కుమార్ 50 కిలోల బియ్యం అందజేయడం జరిగింది ఇట్టి ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ అధ్యక్షులు స్టాలిన్ నర్సింలు జనరల్ సెక్రెటరీ కాశ బోయిన మహేష్ మండల్ కిసాన్ సెల్ అధ్యక్షుడు చౌదరి శ్రీనివాస్ ఉపాధ్యక్షుడు గ్రామ దొర గొల్ల పోచయ్య దేవరాజ్ నెల్లూరు కనకయ్య మరిపల్లి గణేష్ బెదరమైన ప్రవీణ్ మంగళ రాజు బి వెంకటి ముప్పిడి బుదయ సాకలి దాకులు చౌదరి యాదగిరి శ్రీను గణేష్ సాయి తదితరులు పాల్గొన్నారు

## యువత సరైన మార్గం ఎంచుకోవాలి.

- దేశ అభివృద్ధిలో యువత పాత్ర కీలకం.
- ట్రాఫిక్ ఎస్ఐ మధు ప్రసాద్.




సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 05,భద్రాచలం పట్టణంలోని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు సోమవారం ట్రాఫిక్ ఎస్ఐ మధు ప్రసాద్ ఆధ్వర్యంలో ట్రాఫిక్ నియమాలు మరియు డ్రగ్స్ దుర్వినియోగం పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దాదాపు 200 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మధు ప్రసాద్ మాట్లాడుతూ.. యువతను పట్టిపీడిస్తున్న గంజాయి, డ్రగ్స్ వంటి చెడు వ్యసనాల కు దూరంగా ఉండాలని అన్నారు. అదే విధంగా వాహనాలు నడిపే సమయంలో ట్రాఫిక్ నిబంధనలు తప్పక పాటించాలని అన్నారు. దేశ అభివృద్ధిలో యువత పాత్ర కీలకం కానుంది అన్నారు. చదువుని కష్టంతో కాకుండా, ఇష్టంతో చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ మరియు సిబ్బంది పాల్గొన్నారు..

## ఆల్ పెన్షనర్స్ ఆధ్వర్యంలో సరోజినీ వృద్ధాశ్రమంలో అన్నదానం.




సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 05,కీర్తిశేషులు టి రత్నం పెద్దకర్మ సందర్భముగా భద్రాచలం లోని సరోజినీ వృద్ధాశ్రమంలో ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ భద్రాచలం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం సోమవారం నిర్వహించారు. స్వర్గీయ రత్నం ఉపాధ్యాయునిగా భద్రాచల ప్రాంతంలో పనిచేసే రిటైర్ అయ్యారు వీరు ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ సభ్యులుగా కొనసాగుతున్నారు. వీరు ది 26 జూలై 2024న హఠాత్ మరణం చెందారు కావున సోమవారం వారి పెద్దకర్మ సందర్భముగా ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సరోజినీ వృద్ధాశ్రమం లో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ భద్రాచలం డివిజన్ అధ్యక్షులు బందు వెంకటేశ్వర రావు మాట్లాడుతూ స్వర్గీయ రత్నం కుటుంబానికి తమ సంతాప సానుభూతిని తెలుపుతూ రత్నం పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటున్నాము అని అన్నారు. ఈ సమావేశంలో ఇంకనూ మాదిరెడ్డి రామ్మోహనరావు, ఎస్ రాజబాబు తదితరులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు బందు వెంకటేశ్వర రావు. ప్రధాన కార్యదర్శి కె ఎస్ ఎల్ వి ప్రసాద్. కోశాధికారి డి కృష్ణమూర్తి. డివిజన్ నాయకులు నాళం సత్యనారాయణ, ఎస్ రాజబాబు, మాదిరెడ్డి రామ్మోహనరావు, ఐలయ్య, అక్కయ్య, సుధాకర్ రెడ్డి, కిషన్ రావు. వి బదరీనాథ్, ఐ వి సత్యనారాయణ, వి రాంబాబు, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## మువ్వా నీ కలిసిన డాక్టర్ మట్టా దయానంద్.



సీ కే న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునిర్.తెలంగాణ రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయ్ బాబు ని సత్తుపల్లి పట్టణంలోని ఆయన నివాసంలో డాక్టర్ మట్ట దయానంద విజయకుమార్ కలిసి పుష్పగుచ్చంతో శుభాకాంక్షలు తెలుపుతూ శాలవా తో సత్కరించినారు .ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# తక్షణమే కస్తూర్బా పాఠశాల ఎస్ ఓ ను సస్పెండ్ చేయాలి.





- 35 మంది విద్యార్థులకు ఫుడ్ పాయిజన్
- ఫుడ్ పాయిజన్ అయిన విద్యార్థులను పరామర్శిస్తున్న ఎస్ఎఫ్ఐ నేతలు
- హాస్టల్ లో నాసీరకమైన భోజనమే కారణం
- సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని జిల్లా కలెక్టర్ కు అందజేసిన ఎస్ఎఫ్ఐ నాయకులు
- ఫుడ్ టెండర్ ను రద్దుచేసి రీటెండర్ నిర్వహించాలి
- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి యం .తారా సింగ్ నాయక్

సీకే న్యూస్ ప్రతినిధి, పెంట్లవెల్లి: పెంట్లవెల్లి మండల కేంద్రంలోని ఉన్న కేజీబీవీ హాస్టల్లో విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ కావడంతో కొల్లాపూర్ ప్రభుత్వ హాస్పిటల్లో విద్యార్థులను పరామర్శించి మెరుగైన వైద్యం అందించాలని కోరిన ఎస్ఎఫ్ఐ నాగర్ కర్నూల్ జిల్లా కార్యదర్శి ఎం తారా సింగ్ వారి బృందం .అనంతరం వారు జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ కు సోమవారం పెంట్లవెల్లి కేజీబీవీ హాస్టల్ లో విద్యార్థుల సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు ఎస్ఎఫ్ఐ నాయకులు మాట్లాడుతూ విద్యార్థులకు మంచి వైద్యం అందించాలని వైద్యులను కోరారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం తారా సింగ్ మాట్లాడుతూ పెంట్లవెల్లి మండల కేంద్రంలో ఉన్న కస్తూర్బా గాంధీ పాఠశాలలో ఆదివారం ఒకేసారి 35 మంది విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ కి కారణమైన ఎస్ఓ పై తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. విద్యార్థులకు పాడైపోయిన, కుల్లి పోయిన, కూరగాయలను వండడం ద్వారా, ఇలాంటి పరిస్థితి ఇక్కడ చోటుచేసుకుందని ఆయన తెలిపారు. పాడైపోయిన కూరగాయలు, వాటిపై ఈగలు దోమలు వాలినటువంటివి, వాటితో వంట వండడం వలన ఈ ఘటన జరిగిందని ఆయన తెలిపారు. జిల్లా ఉన్నతాధికారులు కూడా పర్యవేక్షణ చేయకుండా వేల జీతాలు తీసుకొని నామ మాత్రపు పర్యవేక్షణ చేసి చేతులు దులుపుకుంటున్నారని వారు అన్నారు. వీటికి కారణం హాస్టల్ ఎస్ ఓ నిర్లక్షమేననీ ఆయన మండిపడ్డారు. అలాగే సంబంధిత హాస్టల్ ఎస్ ఓ ను తక్షణమే సస్పెండ్ చేయాలని ఆయన అధికారులను కోరారు. విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం తగదనీ వారికి నాణ్యమైన భోజనం అందించకుండా నాసిరకమైనా భోజనం పెట్టడం వలనే ఫుడ్ పాయిజన్ కు కారణం అయ్యిందని అన్నారు. ఫుడ్ టెండర్ను కూడా రద్దుచేసి వేరే వ్యక్తికి ఇవ్వాలని వారు అన్నారు. నాసిరకమైన కూరగాయలు నాసిరకమైన చికెన్ గుడ్లు, పండ్లు తక్కువ ధరలకు తెచ్చి విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న టెండర్ దారులపై కూడా చర్యలు తీసుకోవాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు పాఠశాలలో విద్యార్థులు మలవిసర్జనకు బయటికి వెళ్లి వస్తున్నారని వాటిపై కూడా చర్యలు తీసుకోవాలని అన్నారు కనీసం సౌకర్యాలు లేక లెట్రిన్స్ బాత్రూమ్స్ లేక విద్యార్థులకు చెట్లపొంటి వెళు న్నారని వారు అన్నారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ కొల్లాపూర్ డివిజన్ అధ్యక్షుడు సులిగిరి తరుణ్ డివిజన్ నాయకులు మంజు ప్రకాష్ కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## కాశీ విశ్వేశ్వర స్వామి దేవాలయమునకు దాతల దాతృత్వం





పలమనేరు నియోజకవర్గం, ఆగస్టు 5, న్యూస్:నాగేంద్రహారాయ త్రిలోచనాయ, భస్మాంగరాగాయ మహేశ్వరాయ, నిత్యాయ శుద్ధాయ దిగంబరాయ, తస్మై నకారాయ, నమః శివాయ.

పలమనేరులోని గంగమ్మ గుడి వీధిలోగల, కాశీ విశ్వేశ్వర స్వామి దేవస్థానం ప్రాచీనమైనది, విశేషమైనది. గణేష, శివ, పార్వతి, సుబ్రహ్మణ్య, అయ్యప్ప, నవగ్రహ, నాగులరాళ్లు, దక్షిణామూర్తి మొదలగు దేవుళ్ళతో అలారారుతూ... భక్తులను విశేషంగా ఆకర్షిస్తున్న దేవస్థానం.

వివరాలు ఇలా ఉన్నాయి.

ఈరోజు కాశీ విశ్వేశ్వర దేవస్థానమునకు, గంటాఊరుకు చెందిన మురుగన్ స్వామివారికి, ప్రసాదం చేయడానికి, ప్రసాద సామాగ్రి మరియు దీపం స్టాండ్లు భక్తితో దేవస్థానానికి అందజేశారు.

అలాగే పెంగరగుంటకు చెందిన, వెంకటేష్ స్వామివారి గర్భాలయంలో, ఫ్లోర్ టైల్స్ మరియు వాల్ టైల్స్ వితరణగా వేసి ఇవ్వడం జరిగిందని ఈ సందర్భంగా ఆలయ పూజారులు తెలియజేశారు.

ఈ సందర్భంగా అర్చకులు దాతలకు ఆశీర్వాద వచనాలు పలికి, స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు

ఈ కార్యక్రమంలో దాతలు, పూజారులు, భక్తులు పాల్గొన్నారు.

## హెల్త్ ఎమర్జెన్సీని ప్రకటించాలి.

- సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చలమాల విఠల్రావు డిమాండ్.
- విష జ్వరాలు, డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్, వైరల్ జ్వరాలతో తో అట్టుడికి పోతున్న సత్తుపల్లి నియోజకవర్గం.




సీ కే న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునిర్. సత్తుపల్లి నియోజకవర్గంలోని పేద, దళిత, గిరిజన ప్రజలు ఎక్కువమంది ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యం సరిగా అందక చాలా ఇబ్బందులకు గురవుతున్నారు ,ప్రైవేటు ఆసుపత్రుల్లో ఇష్టానుసారంగా అధిక ఫీజులు, టెస్టుల పేరుతో అధిక మొత్తంలో వసూలు చేస్తుండటంతో పేదలు ఇబ్బందులకు కి గురవుతున్నారు.

ప్రభుత్వ ఆసుపత్రుల్లో కనీస సౌకర్యాలు ఉండటం లేదు,బెడ్లు సరిపోవడం లేదు,అన్నిరకాల రక్త పరీక్షలకు సౌకర్యాలు లేవు ,ఏరియా ఆసుపత్రుల్లో ప్లేట్ లెట్ టెస్ట్ పరికరాలు లేవు ,డెంగ్యూ టెస్ట్ చేయటానికి కిట్స్ అయిపోయాయని ,యాంటీబయటిక్ ఇంజక్షన్స్ సరఫరా చాలా తక్కువగా ఉంది. ఉదాహరణకు పెనుబల్లి 50 పడకల ఆసుపత్రికి రోజుకి ఇన్ పేషెంట్స్ 300 మంది వస్తున్నారని, బెడ్స్ లేక రోగులకు వైద్యం చేయటానికి, స్టాఫ్ కు చాలా ఇబ్బంది కలుగుతుందని వారు వాపోతున్నారు.రక్త పరీక్ష సంబంధించినటువంటి పరికరాలు, టెస్ట్ చేసే కిట్స్ అందించాలని, అవసరమైతే ఇతర ప్రాంతాల నుంచి డాక్టర్స్ ని ఈ హాస్పిటల్స్ కి పంపించాలని, ప్రతి పీహెచ్సీలో 24 గంటల సేవలు చేసి పేద ప్రజలను ఆదుకోవాలని, తక్షణమే పాలకులు హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించాలని స్థానిక శాసనసభ్యుల్ని మరియు ఖమ్మం జిల్లా ముగ్గురు మంత్రివర్యులు, నియోజకవర్గ ప్రజలు వేడుకుంటున్నారు. ఇంటికొకళ్ళిద్దరు రోగులున్న పరిస్థితుల్లో నియోజక వర్గంలో హెల్త్ ఎమర్జెన్సీని తక్షణమే అమలు చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చలమాల విఠల్రావు డిమాండ్ చేశారు.

## టి జే యు ఆధ్వర్యంలో ఎంపీడీవో రాములు నాయక్ గారికి శాలువాతో సన్మానం



సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ :ఆత్మకూరు మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో రాములు నాయక్ ని టీ జే యూ మండల అధ్యక్షులు గడ్డం నాగరాజు ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువతో సత్కరించి ఘనంగా సన్మానించారు . ఈ సందర్భంగా రాములు నాయక్ మాట్లాడుతూ ఒక వారం రోజుల పాటు మండలంలోని అన్ని గ్రామాలల్లో పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమం నిర్వహిస్తున్నామని జర్నలిస్టులు ప్రజలకు అవగాహన కలిగే విదంగా తోడ్పాటు అందించాలని కోరారు . ఈ కార్యక్రమంలో టీ జే యూ మండల గౌరవ అధ్యక్షులు నోముల రవీందర్ రెడ్డి , టీ జే యూ మండల గౌరవ సలహాదారులు గుర్రాల నాగరాజు , టీ జే యూ మండల ఉపాధ్యక్షులు షేక్ అజీజ్ , టీ జే యూ మండల ప్రధాన కార్యదర్శి గుర్రం మల్లేష్ , టీ జే యూ మండల అధికార ప్రతినిధి పొన్నగాని సతీష్ గౌడ్ , టీ జే యూ మండల మహిళా కన్వీనర్ దంతూరి సుమలత గౌడ్ , టీ జే యూ మండల సహాయ కార్యదర్శి పానుగంటి బాల గంగాధర్ , టీ జే యూ మండల కోశాధికారి కట్టెకోల రమేష్ , టీ జే యూ మండల కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు .

## యాదగిరిగుట్ట పట్టణంలో పర్యటించిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



సి కే న్యూస్ (సంపత్) ఆగస్ట్ 05 :సోమవారం ఉదయం యాదగిరిగుట్ట పట్టణంలో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పర్యటించారు.మొదటగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా యాదగిరిగుట్ట పట్టణంలోని ఓ వెంచర్లోని మున్సిపల్ 10% భూమిలో మొక్కలు నాటారు.స్వామివారి పాదాల వద్ద విద్యార్థులతో కలిసి స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా ర్యాలీలో పాల్గొన్నారు.అనంతరం యాదగిరిపల్లి హయగ్రీవ స్వామి వారి ఆలయ ప్రాంతంలోని ఓ వెంచర్ 10%భూమిలో ఎక్సైజ్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో నిర్వహించిన వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా ఈతమొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు,ఎక్సైజ్ అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## డాయ్ యాప్ బాధితుల వేడుకోలు




పలమనేరు, ఆగస్టు 5, సి కె న్యూస్ ప్రతినిధి: పలమనేరులో డాయ్ యాప్ కలకలం అందరికీ తెలిసిందే. చాలామంది ఈ యాప్ లో డబ్బు కట్టి పోగొట్టుకోవడం తెలిసిందే.

దీనిపై చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ త్రిసభ్య కమిటీని నియమించి రెండు రోజులపాటు బాధితుల వద్ద నుండి అర్జీలు తీసుకోవడం జరిగింది. జూలై 28వ తారీకు అర్జీలు ఇవ్వడం జరిగిందని, పది రోజులు కావస్తున్నా.... ఇంతవరకు కేసు స్టేటస్ తెలియడం లేదని, ఎవరిని అడగాలో తెలియక, ఆర్డిఓ ఆఫీస్ కి వచ్చామని, ఇక్కడ ఆర్డివో లేనందున, సభార్డినేట్కు అర్జీ ఇవ్వడం జరిగిందని డాయ్ బాధితులు తెలియజేశారు.

మా డబ్బు మాకు రికవరీ చేసి ఇవ్వాల్సిందిగా ప్రార్థిస్తున్నామని, దిగువ మధ్య తరగతి, మధ్యతరగతి ప్రజలు అధికంగా ఉన్నామని, రోజువారీ కూలీలు చేసేవారు ఉన్నారని, దయచేసి మేము కట్టిన డబ్బు రికవరీ చేసి ఇవ్వాల్సిందిగా సంబంధిత అధికారులను ప్రార్థిస్తున్నామని, ఈ సందర్భంగా డాయ్ బాధితులు తెలియజేశారు.

# దశాబ్ద కాల ప్రజల చిరకాల కోరికను నెరవేర్చిన-మంత్రి ఉత్తమ్

- మండల ప్రధాన రోడ్లకు మహర్దశ
- 2.5 కోట్లతో నిర్మించే 33/11 కె వి విద్యుత్ ఉప కేంద్రానికి శంఖుస్థాపన చేసిన
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



సికె న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి (రామయ్య) జూలై 05:మఠంపల్లి మండలాన్ని రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలిచే విధంగా అభివృద్ధి చేస్తానని రాష్ట్ర ఇరిగేషన్,సివిల్ సప్లై మంత్రి నల్లమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. సోమవారం మఠంపల్లి మండలం బక్కమంతుల గూడెం లో 2.5 కోట్లతో నిర్మించే 33/11 కె వి విద్యుత్ ఉప కేంద్రానికి శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఈ విద్యుత్ ఉపకేంద్రం కోసం ప్రజలు, రైతులు దశబ్ద కాలంగా కోరుతున్నారని ఇప్పుడు ఆ కోరిక నెరవేరిందని అన్నారు. సుల్తానపూర్ తండా వద్దా నాగార్జున సిమెంట్ చెన్నాయి పాలెం సబ్ స్టేషన్ ల పనులు కూడా త్వరగా పూర్తి చేసి అందుబాటులోకి తేవాలని, అలాగే ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే నా దృష్టికి తేవాలని అధికారులకు సూచించారు.

80 కోట్లతో 10 మీటర్ల వెడల్పు తో హుజుర్నగర్ నుండి మట్టపల్లి వరకు,10 కోట్లతో చౌటపల్లి నుండి మేళ్లచెర్వు వరకు, 17 కోట్లతో మట్టంపల్లి నుండి జానపహాడ్ రోడ్ మార్గంలో వర్ధాపురం, రాఘవాపురం వద్ద రెండు బ్రిడ్జ్ లు,అలాగే 11.5 కోట్లతో చెన్నాయి పాలెం వద్ద బ్రిడ్జి నిర్మించటం జరుగుతుందని త్వరలో పనులు ప్రారంభం చేయటం జరుగుతుందని తెలిపారు.

అమరవరం, పెద్దవీడు లిఫ్ట్ ఇరిగేషన్ లకి మరమ్మతులు పూర్తి చేసి అందుబాటులోకి తేవటం జరిగిందని,మరింత ఆయకట్టును పెంచటానికి ఏమైనా లిఫ్ట్ ఇరిగేషన్ లు అవసరం ఉంటే మంజూరు చేస్తానని మంత్రి తెలిపారు.

రైతులకోసం 24 గంటల నాణ్యమైన విద్యుత్ ని అందిస్తున్నామని, అలాగే గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్ల లోపు వాడుకున్న వారికి జీరో బిల్లు వస్తుందని, మహాలక్ష్మి పథకం కింద మహిళలు ఉచితంగా ఆర్ టి సి బస్సు లలో ఉచితంగా ప్రయాణం చేస్తున్నారని,500 రూపాయలకే గ్యాస్ అందిస్తున్నామని మంత్రి తెలిపారు.

ఈ కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, హుజూర్నగర్ ఆర్ డి ఓ శ్రీనివాస్, జడ్పీ సి ఈ ఓ వి వి అప్పారావు, ట్రాంస్కో
ఎస్.ఈ. సి హెచ్ పాల్ రాజ్,
డి.ఈ. లు వెంకట కృష్ణయ్య,డాలి నాయుడు,
ఈ.ఈ. కృష్ణ రెడ్డి,తహసీల్దార్ మంగ,పార్టీ నాయకులు కార్యకర్తలు వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పలమనేరు ఆర్టీసీ డిపోను కాపాడండి

- పలమనేరు పరిరక్షణ సమితి



పలమనేర్ నియోజకవర్గం, ఆగస్టు 5, సి కె న్యూస్. పలమనేరు ఆర్టీసీ డిపో నందు కాలం చెల్లిన బస్సులు, డొక్కు బస్సులు ఉన్నాయని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో, రెవెన్యూలో,
పలమనేరు ఆర్టీసీ డిపో అగ్రగామిగా ఉండేదని, 24 సూపర్ ఎక్స్ప్రెస్ లు ఉండేవని, ఈరోజు ఒక సూపర్ ఎక్స్ప్రెస్ కూడా లేదని, దీనికి కారణం ఆర్టిసి అధికారులేనని, పలమనేరు అటు కర్ణాటకకు, ఇటు తమిళనాడు బార్డర్ లో ఉందని ,ఒకప్పుడు బెంగళూరుకు డైరెక్ట్ బస్సులు ఉండేవని, ఇప్పుడు పల్లె వెలుగులు తప్ప ఇంకే బస్సులు లేవని, పలమనేరు డిపోను నిర్వీర్యం చేయాలని జరుగుతున్న ప్రయత్నాలను ఆపాలని, ఈ సందర్భంగా పలమనేరు పరిరక్షణ సమితి ఆర్టీసీ డిపో ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా, పలమనేర్ డిపో మేనేజర్ కు వినతిపత్రం సమర్పించారు.
ఈ కార్యక్రమంలో పలమనేరు పరిరక్షణ సమితి సభ్యులు పాల్గొన్నారు.

# మీ సహకారం మరువలేనిది.....

- సమిష్టిగా పనిచేశాం -ప్రగతిని సాధించాం ...
- పని ఒత్తిడిలో ఎవ్వరినైనా ఇబ్బంది పెడితే క్షమించండి...
- ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు వ్యాఖ్యలు..





తల్లాడ ఆగస్ట్ 05, సీకే న్యూస్ ప్రతినిధి విజయ్ ....

నాకు వేరే వ్యాపకాలు లేవు కేవలం ప్రజాసేవే నా వ్యాపకం తప్ప ఏదేమైనా మీరిచ్చిన సహకారం సహాయత నేనెన్నటికీ మర్చిపోలేని మీరిచ్చిన ఈ సహకారంతో మీరు ఆశించిన విధంగా నా జీవితాన్ని ప్రజాసేవలో వినియోగించడానికి,మరింత విస్తృతం చేయడానికి నా శక్తి సామర్థ్యాలను మించి పాటుపడతానని ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు అన్నారు

సోమవారం మధ్యాహ్నం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఈ ఐదు సంవత్సరాలు పదవి కాలం ముగిసిన సందర్భంగా వారికి ఆత్మీయ వీడ్కోలు సభ నిర్వహించారు..

ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు మాట్లాడుతూ నేను ఈ ఐదు సంవత్సరాలు మండలాన్ని అభివృద్ధి కార్యక్రమాల్లో నడిపించడానికి సహకరించిన ప్రజాప్రతినిధులకు,నా తోటి ఎంపీటీసీలకు,అధికారులకు ముందుగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని ఏదైనా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలంటే దానిని లీడ్ చేస్తున్న వారిది కాదు, వారి సమాచార సిబ్బంది సహకారంతోనే ఫలితాలు ప్రగతిని సాధిస్తాయని మండలంలో ప్రగతిని పరిచయం చేసిన ప్రతి ఒక్క ఎంపీటీసీ,సర్పంచ్ లకు,ప్రజా ప్రతినిధులకు అధికార యంత్రాంగాలు కీలకమని ఇటువంటి సమిష్టి కృషితో పనిచేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేస్తున్నానని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు

ఈ వీడ్కోలు సభను ఉద్దేశించి అధికారులు ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ ఈ ఐదు సంవత్సరాల కాలంలో మన మండలానికి ఒక ప్రొఫెషనల్ పొలిటిషన్ దొరికాడని, అంతేకాకుండా,మండలంలో జనరల్ బాడీ,తదితర సమావేశాలు నిర్వహణలో సమర్థవంతంగా నిర్వర్తించేవాడని నిజంగా మాకు విధి నిర్వహణకు ఒక ప్రత్యేక షెడ్యూల్ ఇచ్చి పక్కా ప్రణాళిక బద్ధంగా పనిచేయడానికి దోహదపడ్డారని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు..

ఈ కార్యక్రమంలో ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు,జడ్పిటిసి దిరిశాల ప్రమీల,ఎంపీడీవో కొండపల్లి శ్రీదేవి,అన్ని గ్రామాల ఎంపీటీసీలు, అన్ని శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు,అన్ని శాఖల సవార్డినేట్స్ తదితరులు పాల్గొన్నారు....

# ప్రతి ఒక్కరూ సేవా గుణాన్ని అలవర్చుకోవాలి

- మాజీ జడ్పిటిసి కొప్పుల సైదిరెడ్డి
- పదవులు ముఖ్యం కాదు సేవే ముఖ్యం సేవే లక్ష్యం
- మాజీ సర్పంచ్ అన్నెం శిరీష కొండారెడ్డి



సికె న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి (రామయ్య) ఆగస్టు 05: ప్రతి ఒక్కరూ సేవా గుణాన్ని అలవర్చుకోవాలని మాజీ జెడ్పిటిసి కొప్పుల సైదిరెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని వేపల సింగారంలో అన్నెం వెంకట్ రెడ్డి జ్ఞాపకార్థం ఆయన కోడలు కుమారుడు తాజా మాజీ సర్పంచ్ అన్నెం శిరీష కొండారెడ్డి 70 వేల రూపాయల విలువగల సైకిలను నిరుపేద విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెంకటరెడ్డి గతంలో అనేక సేవా కార్యక్రమాలు చేయడం చూసిన కుమారుడు కరోనా కష్టకాలంలో గ్రామంలో నిరుపేద కుటుంబాలకు 58 రోజులపాటు నిత్యాన్నదానాన్ని పంపిణీ చేశారు. అంతేకాకుండా ఈ వేసవిలో గ్రామంలోని అన్ని బోర్లు వట్టిపోవడంతో తాగునీరు లేక ఇబ్బందులు పడుతున్న గ్రామ ప్రజలకు తన సొంత ఖర్చులతో ట్రాక్టర్ ట్యాంకర్, ఆటో ట్యాంకర్ కొనుగోలు చేసి వాటి ద్వారా రెండు నెలల పాటు తాగునీటిని ఇంటింటికి పంపిణీ చేశారు. వేపల సింగారం నుండి మిట్టగూడెంలోని ప్రాథమిక పాఠశాల చదువుతున్న 10 మంది విద్యార్థులు రెండు కిలోమీటర్ల మేర నడిచిపోతున్న వారిని చూసి చలించిపోయిన మాజీ సర్పంచ్ దంపతులు పది సైకిళ్లను పంపిణీ చేయడం హర్షించదగ్గ విషయమని ఆయన అన్నారు. తదనంతరం వారిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో హుజూర్నగర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వరరావు, కాంప్లెక్స్ హెచ్ఎం బీరెల్లి శ్రీనివాసరెడ్డి, గ్రామ ప్రత్యేక అధికారి డాక్టర్ శ్రీనివాసరెడ్డి, కార్యదర్శి గిరిజకుమారి, నంది రెడ్డి సైదిరెడ్డి, భాస్కర్ రెడ్డి, హరిలీల బ్రహ్మారెడ్డి, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమం

- పాల్గొన్న డాక్టర్ మట్టా.




సీ కే న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునిర్.తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమం ను సత్తుపల్లి పురపాలక సంఘం ఆధ్వర్యంలో స్థానిక స్కూల్ విద్యార్థులతో భారీ అవగాహన ర్యాలీ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ పాల్గొని , స్థానిక వేంసూర్ రోడ్డులో స్కూల్ విద్యారిని,విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు.
ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లు,మున్సిపల్ కమిషనర్ మరియు పోలీసు ఉన్నత అధికారులు,స్కూల్ యాజమాన్యాలు,విద్యార్థులు,కాలేజ్ విద్యార్థులు,పట్టణ,మండల కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి




వేములపల్లి ఆగస్టు 5 సికే న్యూస్):-గ్రామాల్లో ఈ నెల 5 సోమవారం నుంచి తొమ్మిదో తారీఖు వరకు స్వచ్ఛదనం పచ్చదనం నిర్వహించనున్నట్లు వేములపల్లి ఎంపీడీవో శారదా దేవి, ప్రత్యేక అధికారి శ్రీనివాస్ తెలిపారు. సోమవారం వేములపల్లి పంచాయతీ కార్యదర్శి కుమార్ శ్రవణ్ కుమార్ పచ్చదనం నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతి ప్రజా ప్రజ్వలన చేసి మాట్లాడారు. ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరిచేలా మొక్కల పెంపకం పారిశుధ్యం చేపట్టనున్నట్లు తెలియజేశారు. 12 గ్రామపంచాయతీలోని ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు భాగస్వాములతో ,వివిధ శాఖల సమన్వయంతో స్వచ్ఛదనం పచ్చదనం విజయవంతం చేయడానికి ప్రత్యేక చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మాలికాంతరెడ్డి ,జడ రాములు యాదవ్ ,రావు ఎల్లారెడ్డి, మాజీ ప్రజా ప్రతినిధులు , అధికారులు ,గ్రామపంచాయతీ సిబ్బంది ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి మండల ప్రత్యేకాధికారి,జిల్లా డిప్యూటీ సీఈఓ-శ్రీనివాసరావు




వేములపల్లి ఆగస్టు 5(సికె న్యూస్): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినస్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని మండల ప్రత్యేకాధికారి, జిల్లా డిప్యూటీ సీఈవో శ్రీనివాసరావు కోరారు. స్వచ్ఛదనం-పచ్చదనం 5రోజుల కార్యక్రమంలో భాగంగా మొదటి రోజు మండల కేంద్రంలో వివిధ ప్రభుత్వ అధికారులతో పాటు వైద్య సిబ్బందితో కలిసి ర్యాలీ నిర్వహించారు. అనంతరం గ్రామ గ్రామ పంచాయితీ కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన సమావేశం వద్ద జ్యోతి ప్రజ్వలన చేసి మాట్లాడారు. పర్యావరణ పరిరక్షణ కోసం, ప్రతి పల్లె పరిశుభ్రంగా ఉండాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఐదు రోజుల వినూత్నమైన కార్యక్రమాన్ని రూపొందించారన్నారు. ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు విరివిగా మొక్కలు నాటాలన్నారు. అదేవిధంగా అధికారులు, గ్రామపంచాయతీ సిబ్బంది, ప్రజలు అందరు సమన్వయం చేసుకొని బాధ్యతగా పనిచేస్తూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో శారదా దేవి, ఎంపీ ఓ లలిత, ఆర్ డబ్ల్యు ఎస్ ఏఈ భవానీ, పిఏసిఎస్ చైర్మన్ జడ రాములు, గ్రామ కార్యదర్శి గజ కంటి శ్రవణ్, హెల్త్ సూపర్వైజర్ శాంతమ్మ, సెకండ్ ఏఎన్ఎం పుట్టల శైలజ, అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్స్, ఉపాధి హామీ సిబ్బంది,మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మాలికాంతరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# టీజేయు ఆధ్వర్యంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మండల వైద్య అధికారి డాక్టర్ వంశీకృష్ణ గారికి శాలువాతో సన్మానం



సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ :ఆత్మకూరు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మండల వైద్యాధికారి డాక్టర్ వంశీకృష్ణని టీ జే యూ మండల అధ్యక్షులు గడ్డం నాగరాజు ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువతో సత్కరించి ఘనంగా సన్మానించారు . ఈ సందర్భంగా డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని కోరారు . గోరు వెచ్చని నీటిని తాగాలని సూచించారు . మీ ఇంటి చుట్టూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు . ఎలాంటి ఆరోగ్య ఇబ్బందులు అనిపించిన వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చి వైద్య పరీక్షలు చేయించుకోవాలని ప్రజలను కోరారు . ఈ కార్యక్రమంలో టీ జే యూ మండల గౌరవ అధ్యక్షులు నోముల రవీందర్ రెడ్డి , టీ జే యూ మండల గౌరవ సలహాదారులు గుర్రాల నాగరాజు , టీ జే యూ మండల ఉపాధ్యక్షులు షేక్ అజీజ్ , టీ జే యూ మండల ప్రధాన కార్యదర్శి గుర్రం మల్లేష్ , టీ జే యూ మండల అధికార ప్రతినిధి పొన్నగాని సతీష్ గౌడ్ , టీ జే యూ మండల మహిళా కన్వీనర్ దంతూరి సుమలత గౌడ్ , టీ జే యూ మండల సహాయ కార్యదర్శి పానుగంటి బాల గంగాధర్ , టీ జే యూ మండల కోశాధికారి కట్టెకోల రమేష్ , టీ జే యూ మండల కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు .

# ఆత్మకూర్ ఎస్సై గారికి శాలువాతో సన్మానం

- సింగిల్ విండో డైరెక్టర్ తండ నరసింహ గౌడ్
- కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు సామ నల్లారెడ్డి

సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ :ఆత్మకూరు మండల పరిధిలోని పల్లెర్ల గ్రామానికి చెందిన సింగిల్ విండో డైరెక్టర్ తండ నర్సింహ గౌడ్ , కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు సామ నల్లారెడ్డి ఎస్ ఐ కృష్ణయ్య ని పోలీస్ స్టేషన్లో మర్యాద పూర్వకంగా కలిసి శాలువతో సన్మానించారు .



# స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో ప్రజలందరు భాగస్వాములు కావాలి: మండల స్పెషల్ ఆఫీసర్ రాజారాం

సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ :ఆత్మకూరు ఎం: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమం సందర్భంగా ఆత్మకూరు గ్రామ పంచాయతీ కార్యాలయంలో ప్రత్యేక అధికారి మండల ఎంపీడీఓ రాములు నాయక్ గారి అధ్యక్షతన జరిగిన గ్రామ సభ కార్యక్రమంలో పలువురు గ్రామ పెద్దలు నాయకులు ప్రజలు తెలిపిన అభిప్రాయాల మేరకు ముఖ్య అతిథిగా హాజరు అయిన మండల ప్రత్యేక అధికారి (జిల్లా మత్స్య శాఖ అధికారి) రాజారాం గారు మరియు గ్రామ ప్రత్యేక అధికారి ఎంపీడీఓ రాములు నాయక్ గారు మాట్లాడుతూ... ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వాలు చేపట్టే ఏ కార్యక్రమం అయినా తమ వంతుగా ప్రభుత్వ కార్యక్రమం లో భాగస్వాములు కావాలని, రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమం నేడు తేది 05/08/2024 నుండి 09/08/2024 వరకు 5 రోజుల పాటు నిర్వహించడం జరుగుతుంది అని ప్రతి ఒక్కరు బాధ్యతగా తమ పరిసరాల పరిశుభ్రత పాటించాలని సూచించారు. అనంతరం గ్రామంలో ప్రధాన వీధుల లో ర్యాలీ నిర్వహించి స్థానిక పారిశుధ్య సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమం లో పంచాయతీ కార్యదర్శి ఆనంద్ కుమార్, మాజీ సర్పంచ్ జన్నాయికోడే నగేష్, మాజీ ఎంపీటీసీ యాస కవిత ఇంద్రా రెడ్డి, అఖిల పక్ష నాయకులు తుమ్మల నర్సి రెడ్డి, యాస లక్ష్మా రెడ్డి, బీసు చందర్ గౌడ్,గజరాజు కాశీనాథ్, యాస ఇంద్రా రెడ్డి, పోతగాని మల్లేశం, లోడి వెంకటయ్య, కోరే భిక్షపతి, కానుగంటి శ్రీశైలం,మజ్జిగ రాంబాబు, కోరే మల్లేశం, మజ్జిగ నరేష్, అంగన్వాడి టీచర్లు, ప్రాధమిక ఆరోగ్య కేంద్రం %ూచీవీ% , ఆశా వర్కర్ లు , వీవోఏ లు, గ్రామ పంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు



# ఫుడ్ పాయిజన్ అయిన విద్యార్థినిలకు మెరుగైన వైద్యం అందించాలి

- ఇలాంటి ఘటనలు మళ్ళీ పునరావృత్తం కాకుండా చూడాలి
- సంబంధిత అధికారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలి
- మీసాల రామన్న మాదిగ తెలంగాణ దండోరా వ్యవస్థాపక అధ్యక్షులు డిమాండ్



**సీకే న్యూస్ ప్రతినిధి, కొల్లాపూర్:** నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ తాలూకా పెంట్లవెల్లి మండల కేంద్రంలోని కస్తూర్బా బాలికల హాస్టల్ లోని ఫుడ్ పాయిజన్ అయిన విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని, తెలంగాణ దండోరా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు మీసాల రామన్న అధికారులను డిమాండ్ చేశారు. విషయాన్ని తెలుసుకున్న మీసాల రామన్న, తెలంగాణ దండోరా నాయకులతో కలిసి బాలికల హాస్టల్ కు వెళ్లి హాస్టల్ సందర్శించారు. ఈ సందర్భంగా మీసాల రామన్న మాట్లాడుతూ సంఘటన తెలుసుకున్న మంత్రి జూపల్లి కృష్ణారావు తక్షణమే స్పందించి, సందర్శించినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఫుడ్ పాయిజన్ ఎలా జరిగిందని అడిగి తెలుసుకున్నారు. అన్నం లోని పురుగులు వస్తున్నాయని వర్కర్లకు చెప్పిన కూడా పట్టించుకోకుండా ఇలానే ఉంటది తింటే తినండి లేకుంటే లేదాని, విద్యార్థులను వర్కర్లు ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతున్నారని విద్యార్థులు చెప్పారని ఆయన అన్నారు. ప్రతి క్లాస్ కి వెళ్లి విద్యార్థిలను అడిగితే, ఎస్.ఓ మేడం సమయానికి పాఠశాలకు రారు అని, బాత్రూములు టాయిలెట్లు సరిగా లేవని చెప్పారని, అదేవిధంగ టీచర్స్ తో కూడా మాట్లాడడం జరిగిందని, అక్కడికి కలెక్టర్ వచ్చి ఇక్కడ ఉన్న సమస్యలు వెంటనే పరిష్కరిస్తారని, విద్యార్థిని తల్లిదండ్రులకు హామీ ఇవ్వడం జరిగిందని, ఎస్.ఓ మేడం తో పాటు కొందరిని సస్పెండ్ చేయడం జరిగిందనీ ఆయన తెలిపారు అక్కడి నుండి కొల్లాపూర్ లోని ప్రభుత్వ హాస్పిటల్ కు వెళ్లి సూపరిటెంట్ డాక్టర్ శ్రీనివాస్ తో మీసాల రామన్న మాట్లాడి బాలికలకు మెరుగైన వైద్యం అందించాలని, కోరారు వారి పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఇలాంటి ఘటన మరోసారి పునరావృతం కాకుండా చూడాలని అధికారులను కోరారు ఈ కార్యక్రమంలో తెలంగాణ దండోరా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కల్మూరు రాములు మాదిగ, రాష్ట్ర ఉపాధ్యక్షులు మంతటి గోపి మాదిగ, నాగపూర్ ఎల్లస్వామి, కృష్ణయ్య, రవి, గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

# SC వర్గీకరణ పోరాట రిలే నిరాహార దీక్షలో పాల్గొన్న చిన్నపిల్లలు.




**సీకే న్యూస్ ఆగస్టు 5 హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ప్రతినిధి కమలాకర్.** ఎమ్మార్పీఎస్, ఎం ఎస్ పి వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ 30 సంవత్సరాల ఎమ్మార్పీఎస్ సుదీర్ఘ పోరాటంలో మేము సైతం అంటూ ఎమ్మార్పీఎస్ రిలే నిరాహార దీక్షలో పాల్గొన్న చిన్న పిల్లలు,
ఎంతోమంది నాయకులు కార్యకర్తలు పోలీసుల లాటి దెబ్బలు, పోలీసు నిర్బంధాలు, జైలు జీవితాలు, చిన్నపిల్లల రిలే నిరాహార దీక్షలు ఎన్నో రకాల ఎమ్మార్పీఎస్ ఉద్యమ పోరాటాలు మూడు దశాబ్దాల నిరీక్షణ అనంతరం
ఎస్సీల కేటగిరేషన్ ఆగస్టు1 తేదీన సుప్రీంకోర్టు తీర్పు ఇవ్వడం జరిగినది.
ఆగస్టు నెలలో ఈ దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన దినం అదేవిధంగా
ఆగస్టు 1ఒకటవ తేదీన మాదిగలకు, ఉప కులాలకు స్వాతంత్ర్యం వచ్చిన రోజు పండుగ దినం. ఈ విషయం దండోరా ఉద్యమానికి ప్రత్యక్షంగా పరోక్షంగా సహకరించిన ప్రతి ఒక్కరికి
ఎమ్మార్పీఎస్, అనుబంధ సంఘాల నాయకులకు కార్యకర్తలకు,
ప్రజలకు ,ప్రజాస్వామిక వాదులకు, ప్రతి ఒక్కరికి సామాజిక ఉద్యమ అభినందనలు తెలియజేస్తున్నాం. ఒక్కగానొక ఎమ్మార్పీఎస్ ఉద్యమ
పోరాటంలో ఎస్సీల ఏబిసిడి వర్గీకరణ బిల్లును పార్లమెంట్లో ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించడం కోసం జరిగిన రిలే నిరాహార దీక్షలో పాల్గొన్నచిన్నపిల్లలు, బొడ్డు దయాకర్ మాదిగ ఎమ్మార్పీఎస్ మాజీ జాతీయ పోలీ టు బ్యూరో సభ్యులు కుమారుడు బొడ్డు సుమన్ కుమార్, మంద కుమార్ మాదిగ ఎం ఎస్ పి జాతీయ నాయకులు కుమారుడు,తిప్పారపు లక్ష్మణ్ మాదిగ కుమారుడు,వేల్పుల వీరన్న , ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు కుమారుడు, బోట్ల బిక్షపతి మాదిగ , కుమారుడు తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛదనం పచ్చదనం ఇబ్రహీంపూర్ గ్రామంలో




**సీ కే న్యూస్ చేగుంట ఆగస్టు 06 రిపోటర్ ( కొండి శ్రీనివాస్ )** చేగుంట మండలం ఇబ్రహీంపూర్ గ్రామంలో స్వచ్ఛ దనం పచ్చదన కార్యక్రమాన్ని నిర్వహించారు మరియు గ్రామ పంచాయతీలు గ్రామసభ కూడా నిర్వహించడం జరిగించరూ మరియు ఇట్టి ఈ కార్యక్రమంలో హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు లతాంబర్ రావు ప్రైమరీ స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు గ్రామ సెక్రెటరీ నవీన్ అంగన్వాడీ టీచర్స్ కే. మంజుల. సిహెచ్. బుజ్జమ్మ. కె బాల్ లక్ష్మి ఏఎన్ఎం ఆశ వర్కర్స్ డి రాజవ్వ కె స్వప్న ఫీల్డ్ అసిస్టెంట్ నీ రోజా వివో ధనలక్ష్మి సిఏలు కె ప్రభాకర్ ఈ నవీన్ నర్సింలు సపాయివారు ప్రభాకర్ రాజు సుధాకర్ దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు

# ఏజెన్సీ ప్రాంతంలో సీజనల్ వ్యాధులు పై ప్రత్యేక దృష్టి



- రాష్ట్ర పంచాయతీ రాజ్ , గ్రామీణ అభివృద్ధి , గ్రామీణ నీటి సరఫర, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క.
- ఐదు గ్రామాలకు అందుబాటులో కంటైనర్ ఆసుపత్రి.
- జిల్లా లో రెండవ కంటైనర్ ఆసుపత్రి (ఎడ్జర్లపల్లి లో అదనపు ఆరోగ్య ఉపకేంద్రం) ను ప్రారంభించిన మంత్రి .

**సీ కే న్యూస్ వాజేడు మండల ప్రతినిధి షేక్ రహీమ్**
ఏజెన్సీ ప్రాంతంలో సీజనల్ వ్యాధులు పై ప్రత్యేక దృష్టి తో ఐదు మారుమూల గ్రామాల కోసం జిల్లా లో
రెండవ కంటైనర్ ఆసుపత్రి ( అదనపు ఆరోగ్య ఉపకేంద్రం ) ను ఏర్పాటు చేసి ప్రజలకు వైద్యసేవలు అందిస్తున్నామని మంత్రి సీతక్క తెలిపారు.
సోమవారం వాజేడు మండలం ఎడ్జర్లపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన కంటైనర్ ఆసుపత్రి ( అదనపు ఆరోగ్య ఉపకేంద్రం ) ను రాష్ట్ర పంచాయతీ రాజ్ , గ్రామీణ అభివృద్ధి , గ్రామీణ నీటి సరఫర, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క
జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.,
ఏ ఎస్పి శివం ఉపాధ్యాయ లతో కలిసి ప్రారంభించారు.
ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఈ ఏజన్సీ ప్రాంతంలో ఐదు గ్రామాల ప్రజలు నివాసిస్తున్నారని , ఆరోగ్య సమస్యలు వస్తె అనేక ఇబ్బందులు పడుతున్నారని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ ప్రత్యేక చొరవ తో జిల్లాలో రెండవ కంటైనర్ ఆసుపత్రిని ఏర్పాటు చేశామని తెలిపారు. మొదటి సారి పోచాపూర్ గ్రామం లో ఏర్పాటు చేశామని అదేవిధంగా ఎడ్జర్లపల్లిలో ఏర్పాటు చేశామని తెలిపారు.
ఈ కంటైనర్ ఆసుపత్రిలో అత్యవసర చికిత్స నిమిత్తం నాలుగు బెడ్స్ , మందులు ఏర్పాటు చేశామని ప్రతి రోజు ఒక ఏఎన్ఎం ఒక ఆశా వర్కర్ విధులు నిర్వర్తిస్తారని, వారానికి రెండు రోజులు డాక్టర్ అందుబాటులో
అందేవిధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని మంత్రి పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో జెట్పిటీసీ పాయం రమణ, డి ఎం అండ్ హెచ్ ఓ అప్పయ్య, మండల ప్రత్యేక అధికారి డి సి ఓ సర్దార్ సింగ్, తహశీల్దారు, ఎంపి డి ఓ, ప్రాజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కేరళ ప్రకృతి విపత్తు బాధితులను ఆదుకోండి.

– సిపిఐ ఆధ్వర్యంలో విరాళాల సేకరణ.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 05,** కేరళ ప్రకృతి విపత్తు బాధితులను ఆదుకునేందుకు దాతలు ముందుకు రావాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కల్లూరి వెంకటేశ్వరరావు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కేరళ రాష్ట్రంలోని వాయినాడు జిల్లాలో ప్రకృతి విపత్తు సర్వం తుడిచిపెట్టిన విషయం తెలిసిందే. ఆ బాధితులను ఆదుకునేందుకు సోమవారం సిపిఐ ఆధ్వర్యంలో విరాళాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా కల్లూరి తో పాటు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రావులపల్లి రవికుమార్ మాట్లాడుతూ ప్రకృతి విపత్తు కారణంగా
వందలాది మంది ప్రాణాలు కోల్పోయారని వేలాదిమంది నిరాశ్రయులయ్యారని చెప్పారు. తమ వారు నీటి సుడుల్లో కొట్టుకొని పోతుంటే కొందరు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని దిక్కుతోచని స్థితిలో చూస్తూ ఉండిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రకృతి విపత్తు వల్ల ఆ ప్రాంతాలు పూర్తిగా తుడిచిపెట్టుకు పోయాయని కనీస ఆనవాళ్లు కూడా లేవని చెప్పారు. ఈ విపత్తు పట్ల యావత్ భారత దేశం తో పాటు ఇతర దేశాలు కూడా స్పందిస్తూ మానవతా దృక్పథంతో ఎవరికి తోచిన సహాయాన్ని వారు అందిస్తున్నారని, ఇందులో భాగంగా సిపిఐ ఆధ్వర్యంలో విరాళాల సేకరణ చేపట్టినట్లు తెలిపారు. దాతలు ముందుకు వచ్చి మానవతా దృక్పథంతో బాధితులను ఆదుకునేందుకు సహకరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు కరెడ్ల సురేష్ నాయుడు, సాధన పల్లి సతీష్, కృష్ణయ్య, మనసే, సీతారామరాజు, అశోక్, శ్రీనివాస్, మహేష్ తదితరులు పాల్గొన్నారు

## ఎస్ ఐ ని సన్మానించిన కాంగ్రెస్ నాయకులు



**సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి ,ఆగష్టు 05,** కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కోరం సురేందర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ మండల నాయకులు
టేకులపల్లి నూతన ఎస్ ఐ పి.సురేష్ ని మర్యాద పూర్వకంగా కలిసి శాలవా తో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు బోడ మంగీలాల్ నాయక్ , మాజీ సర్పంచ్ సర్పంచ్ రెడ్యానాయక్, భద్రు నాయక్, శంకర్, , గణేష్, అశోక్, సురేష్, రవి, సర్దార్, బన్సీలాల్, విజయ్, సంజయ్, రామ కృష్ణ తదితరులు పాల్గొన్నారు

# మునగ తోటను, నర్సరీ మొక్కలను పరిశీలించిన జిల్లా కలెక్టర్.



**సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి ఆగష్టు 05,** జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్,అదనపు కలెక్టర్ (ఎల్ బి ) డిఆర్ డి ఓ విద్య చందన,టేకులపల్లి మండలం రాంపురం గ్రామం నందు రైతు దరవత్ హర్జ నాటిన మునగ తోటను సందర్శించినారు, రైతుతో మాట్లాడినారు. తదుపరి సులానగర్ గ్రామం నందు నర్సరీ నందు పెంచుతున్న మునగ మొక్కలను పరిశీలించినారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ నాగభవాని , మండల పరిషత్ అభివృద్ధి అధికారి రవీందర్ రావు,మండల పంచాయతీ అధికారి గణేష్ గాంధీ,అధనపు కార్యక్రమ అధికారి, వ్యవసాయ అధికారి, ఇంజనీరింగ్ కన్సల్టెంట్, సాంకేతిక సహాయకులు, క్షేత్ర సహాయకులు పాల్గొన్నారు.

## బొమ్మనపల్లిలో స్వచ్ఛధనం- పచ్చదనం ర్యాలీ




**సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి ఆగష్టు 05,** ప్రభుత్వం ఇచ్చిన పిలుపులో భాగంగా స్వచ్ఛదనం – పచ్చదనం కార్యక్రమం గురించి ప్రజలకు అవగాహన కల్పించి,ప్రాధాన్యత ను చాటి చెప్పేందుకు సోమవారం టేకులపల్లి మండలం బొమ్మనపల్లి గ్రామంలో ర్యాలీ నిర్వహించడం జరిగింది.ప్రాథమిక పాఠశాల విద్యార్థులు ప్ల కార్డులు పట్టుకొని,ఈ ర్యాలీలో పాల్గొని తమ ప్రత్యేకత ను చాటుకున్నారు. అందరూ కలిసి శ్రమ దానం తో ప్రధాన రహదారి వెంట పిచ్చి మొక్కలను తొలగించారు. బొమ్మన పల్లి పంచాయతీ కార్యాలయంలో గ్రామ సభ ను నిర్వహించారు.పంచాయతీ ప్రత్యేక అధికారి వేమూరి రాజేష్, హైస్కూల్ హెచ్. ఎం. మంగీలాల్, ప్రైమరీ స్కూల్ హెచ్. ఎం. జ్యోతిరాణి, పంచాయతీ కార్యదర్శి సిద్ధాంతి చిట్టి, టీచర్స్ వీరన్న, శంకర్, నరసింహారావు, సీత, మాలతి,పద్మ, నీరజ,గ్రామ పెద్దలు దోర్నాల మోహన్ రావు, ధర్మయ్య,వరప్రసాద్,అంగన్వాడీ టీచర్స్ విజయలక్ష్మి, విజయ, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది కమల, హారిక, సుజాత, ఈ జీ ఎస్ సిబ్బంది,అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు, గ్రామస్తులు, యువత ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఘనంగా జర్నలిస్ట్ రాజేష్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు







**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 05,** బూర్గంపాడు మండల పరిధిలోని బూర్గంపాడు మీడియా వెల్ఫేర్ సొసైటీ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రముఖ జర్నలిస్టు సోము రాజేష్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ సభ్యులు సోము రాజేష్ రెడ్డికి ఘనంగా సన్మానం చేశారు. అనంతరం ఏర్పాటుచేసిన ప్రత్యేక కేకను రాజేష్ రెడ్డి తో కట్ చేయించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథిగా పాల్గొన్న రావులపల్లి తిరుపతిరావు, వలదా సాలయ్య లు మాట్లాడుతూ బూర్గంపాడు మీడియా వెల్ఫేర్ సొసైటీ తమ జర్నలిస్టులకు అండగా ఉంటూ వారి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించడం గొప్ప విషయమని పేర్కొన్నారు. ప్రముఖ విలేఖరి రాజేష్ రెడ్డికి ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## దిశా ఫౌండేషన్ ఆధ్వర్యంలో వనమోత్సవం.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 05,** దిశా ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలోని ఏఎంసీ కాలనీలో వనమోత్సవం సందర్భంగా మొక్కలను నాటారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షురాలు పూజల లక్ష్మీ మాట్లాడుతూ దిశా ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు బివి రాజు ఉపాధ్యక్షురాలు కళ్యాణి ల ఆదేశానుసారం జిల్లా వ్యాప్తంగా వనమోత్సవ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని అన్నారు. మొక్కలను నాటడం వాటిని సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆమె స్పష్టం చేశారు. మొక్కలను నరకటం వల్ల వాతావరణం లో మార్పులు సంభవించి ఉష్ణోగ్రతలు అధికంగా పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరూ మొక్కలను విధిగా పెంచి ప్రకృతిని కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో దిశ కుటుంబ సభ్యులు స్థానిక మహిళలు పాల్గొన్నారు

# పరిసరాలు చుట్టు పరిశుభ్రంగా ఉండాలి అవగాహన సదస్సు పోలంపల్లిలో





**సి కి న్యూస్ చేగుంట ఆగస్టు 06 రిపోటర్ ( కొండి.శ్రీనివాస్ )** చేగుంట మండల్ పోల్లంపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన పచ్చదనం స్వచ్ఛధనం కార్యక్రమం గ్రామ కార్యదర్శి ఆధ్వర్యంలో నిర్వహించి. మన అందరం మన ఇంటి చుట్టూ పరిశుభ్రంగా ఉంచుకోవాలి. అప్పుడు మనకు ఆరోగ్యకరంగా ఎలాంటి సమస్యలు రాకుండా ఉండటం జరుగుతుంది. కాబట్టి మన పరిసరాలు చుట్టూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని వారు సూచించారు మరియు ప్రతి ఇంటికి ఐదు మొక్కలు నాటాలి. వాటి వలన వర్షాలు కురిసే అవకాశం ఉంది కాబట్టి ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పోలంపల్లి గ్రామ కార్యదర్శి. వెంకటేశం. ప్రైమరీ స్కూల్ టీచర్ సంతోష అంగన్ వాడి.టీచర్ మమత. ఆశ వర్కర్ లక్ష్మి సి ఏ రాజేశ్వరి ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీకాంత్. గ్రామ నాయకులు. వెన్నెల సత్యం. పి రాజు. కర్రె పెద్ద స్వామి. కుమ్మరి యాదగిరి .ఆర్ ఎల్లా గౌడ్. ఏం ఐలయ్య. టీ .పెద్ద దుర్గయ్య మహిళలు ప్రైమరీ స్కూల్ విద్యార్థులు . పాల్గొన్నారు

# స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో మొక్కలు నాటిన ఎమ్మెల్యే మందుల సామేల్





**సికె న్యూస్ అడ్డగూడూరు ప్రతినిధి(రాజు)ఆగస్టు05:** యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండలం పరిధిలో డి రేపాక గ్రామంలో స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసి మొక్కలు నాటిన తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ అనంతరం మహాత్మ గాంధీ విగ్రహానికి నివాళులు అర్పించి గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మందుల సామేల్ మాట్లాడుతు. గ్రామ స్వరాజ్యం వస్తేనే దేశ స్వాతంత్ర్యం వస్తుంది మహనీయుడు మహాత్మ గాంధీ చెప్పారని అన్నారు పరిసరాల పరిశుభ్రత విషయంలో ప్రభుత్వం పై ఎంత బాధ్యత ఉందొ పౌరులుగా మనపై కూడా అంతే బాధ్యత ఉంది పల్లెలు పరిశుభ్రంగా ఉంటే దేశం పరిశుభ్రంగా ఉంటుంది అని కావున అన్ని శాఖల అధికారులు సామాన్యయంతో ప్రజలను చైతన్యం చేస్తూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచేలా ప్రజలను భాగస్వామ్యం చేస్తూ అభివృద్ధికి పాటు పడాలి అని అన్నారు పర్యావరణాన్ని రక్షిద్దాం మన కోసం కాదు రేపటి తరానికి బంగారు బాటలు వేద్దాం. ప్రతి ఒక్కరూ చెట్లను పెంచాలని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ ఏమార్వో గ్రామ కార్యదర్శి వివిధ శాఖల అధికారులు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు చిప్పలపల్లి పరుశరామ్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు లింగాల నర్సిరెడ్డి సుధాకర్ రెడ్డి మాజీ సర్పంచ్ అలకుంట్ల నర్సయ్య సింగల్ విండో డైరెక్టర్ సంగు సురేందర్ రెడ్డి ముక్కముల నర్సయ్య యువనాయకులు రాపోలు యాదగిరి ముక్కముల శ్రీకాంత్ ముక్కెర్ల సైదులు తదితరులు పాల్గొన్నారు

## అన్నదాత రైతుల ఉత్పత్తుల దారుల గోడంలు ప్రారంభించిన...డి. ఉమాదేవి.



**నందవరం మండలం సీ కే న్యూస్ ప్రతినిధి,** నందవరం మండల పరిధిలో కె పేట గ్రామంలో అన్నదాత రైతుల ఉత్పత్తుల దారుల గోడంలును సోమవారం రోజున తనిక బృందం డి ఉమాదేవి ప్రారంభించారు.ఆమె మాట్లాడుతూ రైతులకు ఉపయోగపడే గోడంలను రైతులు పండించే ధాన్యానికి నిలువలు చేసుకొనుటకు ఉపయోగించుకోవాలని ఆమె అన్నారు. అదేవిధంగా ఆంధ్రప్రదేశ్, భుత్వం ఉద్యాన శాఖ వారు ఈ ఈ ప్రాజెక్టు విలువ 15, లక్షలు తో గొడంను రైతుల కోసం నిర్మించారు.ఈ కార్యక్రమంలో అన్నదాత రైతుల ఉత్పత్తులదారుల సంఘం చైర్మన్ బి.మల్లికార్జున , సెక్రటరీ ఓ.శ్రీరాములు, సీఈవో యం.తిమ్మప్ప, ఉదయ్ కుమార్ గౌడ్, తనిఖీ బృందం,పి రామాంజనేయులు,డి హెచ్ ఓ, బి శ్రీవాణి, హెచ్ ఓ,గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పట్టణ ప్రజలు మోసపూరిత మాటలు విని తమ విలువైన ఓ.టి.పి. లు ఎవ్వరికి చెప్పవద్దు...

**ఎమ్మిగనూరు మునిసిపల్ కమీషనర్ ఎన్.గంగిరెడ్డి.**

**ఎమ్మిగనూరు సీ కే న్యూస్ ప్రతినిధి,** ఎమ్మిగనూరు పట్టణం లో కొంతమంది వ్యక్తులు జి ఎస్ డబ్ల్యూ ఎస్ డిపార్ట్మెంట్ నుండి కాల్ చేస్తున్నామని చెప్పి పథకాలు అందని లబ్ధిదారులకు ఫోన్ చేసి, వారికి పథకాలు అందేలా చేస్తామని మోసపూరిత మాటలు చెప్పి, వారి బ్యాంక్ అకౌంట్ నుండి డబ్బును ట్రాన్స్ ఫర్ చేయించుకుంటున్నట్లు సమాచారం వచ్చిందని ఎమ్మిగనూరు మునిసిపల్ కమీషనర్ ఎన్.గంగిరెడ్డి తెలిపారు. కనుక పట్టణ ప్రజలు అందరూ ఎట్టి పరిస్థితుల్లోనూ ఎవ్వరికీ కూడా ఓ.టి.పి. లు చెప్పవద్దనీ, సదరు కాల్స్ పట్ల జాగ్రత్త వహించాలని పట్టణ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## తల్లాడ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అన్నారు గూడెం స్కూల్ నందు నోట్ పుస్తకాలు వితరణ.

**తల్లాడ ఆగష్టు 5 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్ :** తల్లాడ లయన్స్ క్లబ్ అధ్యక్షులు బెల్లంకొండ ఆంజనేయులు ఆధ్వర్యంలో సోమవారం అన్నారు గూడెం జడ్పీహెచ్ఎస్ స్కూల్ నందు9,10, తరగతుల విద్యార్థినీ విద్యార్థులకు నోటు పుస్తకాలు వితరణ. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మాట్లాడుతూ నోటు పుస్తకాలు స్పాన్సర్ చేసిన పూర్వ విద్యార్థి దారా శ్రీనివాస్ రావు కి ప్రత్యేక ధన్యవాదాలు ముందుగా తెలియజేస్తున్నాను. మరియు విద్య అనేది గొప్ప నిధి, మీరు మంచిగా చదువుకొని పై చదువులు కెళ్ళి మంచి ఉద్యోగాలలో సెటిలై మీ స్కూలుకు మీ తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని కోరుచున్నాను అన్నారు. డిస్ట్రిక్ట్ జిఎస్టీ కోఆర్డినేటర్ దారా శ్రీనివాసరావు మాట్లాడుతూ మీకు తల్లాడ లయన్స్ క్లబ్ తరపున ఇప్పటికీ పది సంవత్సరాల నుంచి నోట్ బుక్స్ ఇస్తున్నాము. నేను ఇక్కడే చదువుకున్నాను మా స్కూలు మీద మా ఊరు పిల్లలు అంటే అభిమానం కొలది నేను స్పాన్సర్ చేసినాను. మరియు ఈ స్కూలుకి పూర్వ చరిత్ర ఇక్కడ చదువుకొనిన మేధావులు మల్లీడురాఘవయ్య జాయింట్ కలెక్టర్ అయ్యాడు, బొజ్జ అప్పారావు గారు ప్రొఫెసర్ అయ్యారు, ఇనగుర్తి శ్రీనివాసరావు గారు తెలంగాణ విద్యుత్ సౌదంలో మంచి జాబు లో ఉన్నారు వీరందరూ ఇక్కడే చదువుకుని పై స్థాయిలకు వెళ్లి స్థిరపడి ఊరుకు మంచి పేరు




తెచ్చారు. మీరు కూడా అలా చదువుకొని మీ గ్రామానికి మీ స్కూలుకు మీ తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకొచ్చి మీరు పై స్థాయి చదువులకు వెళ్లాలని కోరుకుంటూన్నాను అన్నారు. ఈ కార్యక్రమంలో తోట శ్రీనివాస్ రావు మాట్లాడుతూ పదవ తరగతిలో 10/10 వచ్చిన విద్యార్థులకు పదివేల రూపాయలు చదువు నిమిత్తం ఇస్తా అన్నారు. జి ఎల్ టి కోఆర్డినేటర్ చిట్టెం నరసింహారావు కూడా పై చదువులకు వెళ్లే విద్యార్థులు సహాయం చేస్తా అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రెజరర్ శీలం వెంకట్ రెడ్డి, హెచ్ఎం, ఉపాధ్యాయినీ ,ఉపాధ్యాయులు, విద్యార్థినీ ,విద్యార్థులు మొదలగువారు పాల్గొన్నారు.

## మువ్వా నీ కలిసిన కాంగ్రెస్ నాయకులు





**తల్లాడ ఆగష్టు 5 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్ :** సత్తుపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకుల తెలంగాణ రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయ్ బాబు ని సత్తుపల్లి పట్టణంలోని కల్లూరు తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయన నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తాజా రాజకీయాలపై చర్చించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ తల్లాడ, కల్లూరు మండలాల నాయకులు లిపొట్రు శ్రీనివాసరావు, పాసంగులపాటి లక్ష్మి నారయణ, యరమల చలపతి రెడ్డి, దేవరపల్లి శ్రీనివాసరావు,ముదిగొండ్ల రామకృష్ణ,మాగంటి శ్రీను, యంగల సురేష్, మెడి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

# గ్రీవెన్స్ డే సందర్భంగా పలు సమస్యలపై కలెక్టర్ కు వినతి పత్రాలు ఇచ్చిన బిజెపి నాయకులు



**తల్లాడ ఆగష్టు 5 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్ :** సోమవారం భారతీయ జనతా పార్టీ తల్లాడ మండల శాఖ ఆధ్వర్యంలో మండలంలోని పలు ప్రజా సమస్యలపై ఖమ్మం కలెక్టరేట్లో జరుగుతున్న గ్రీవెన్స్ డే లో సమస్యలపై వినతి పత్రాలు ఇచ్చారు ప్రధమంగా మండలం వ్యవసాయ ఆధారిత మండలం కనుక మండలంలో మిర్చి తోటలు అధిక ఎకరాల్లో సుమారుగా 8 నుంచి పదివేల ఎకరాలు ఆ తరువాత మామిడి రెండువేల ఎకరాలు పామ్ ఆయిల్ వెయ్యి ఎకరాలు పైగా రైతులు సాగు చేసుకుంటున్న సందర్భంలో రైతాంగానికి సూచనలు సలహాలు ఇవ్వడానికి ఉద్యానవన శాఖ అధికారి లేరు తల్లాడ మండలానికి ఇవన్నీ పర్యవేక్షించుకోవడం కోసం రైతులకు సూచనలు సలహాలు ఇవ్వడం కోసం ప్రత్యేకంగా మండలానికి ఉద్యానవన శాఖ అధికారినియమించాలని వినతిపత్రంలో కోరారు తదుపరి వైద్య ఆరోగ్యం పై ప్రస్తుతం సీజన్లో తల్లాడ మండలంలో ని గ్రామాలలో ప్రతి ఇంటికి వైరల్ ఫీవర్ ఉండి ప్రజలు ఎంతో అనారోగ్యానికి గురై ఖమ్మం ప్రైవేట్ ఆసుపత్రులకు పోతుంటే వారికి వేలాది రూపాయలు ఖర్చు పెట్టుకుంటున్న సందర్భంలో వైద్యాధికారులు ప్రజలకు చేరువై వైద్యం చేయాలని ప్రజలు చెంతనే సీజన్లో ఉండాలని కోరారు అట్లాగే పశువైద్యుల ను నియమించాలని మండలంలో గత రెండు సంవత్సరాల బట్టి తల్లాడ కుర్నవల్లి పశువైద్యాధికారులే మిగతా గ్రామాలకు లైవ్ స్టాక్ అసిస్టెంట్లు కూడా లేరు కనుక వెంటనే పశువైద్యాధికారులను లైవ్ స్టాక్ అసిస్టెంట్లను నియమించాలని వినతి పత్రం ఇచ్చారు అన్నారుగూడెం గ్రామంలో అన్నారుగూడెం రైతు వేదికలో స్థానిక వ్యవసాయ విస్తరణాధికారి గత రెండు నెలల తరబడి లేరు దానివలన రైతులకు సూచనలు సలహాలు ఇచ్చేవారు లేరు కనుక రైతులు పలు రకాల ఇబ్బందులకు గురవుతున్నారు రైతులు ఇబ్బందులను తీర్చుకోవడం కోసం వెంటనే అన్నారుగూడెంలో గల రైతు వేదికలో పర్మినెంట్ ఏఈఓ ను నియమించాలని వినతి పత్రం సమర్పించారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఆపతి వెంకట రామారావు నాయకులు తేజావత్ బాలాజీ నాయక్ గాధ కృష్ణారావు రాయల రమేష్ వాడవల్లి నాగేశ్వరరావు చౌడా నాగేశ్వరరావు చల్ల నరేష్ ఎల్లంకి సుధాకర్ పూలనరసింహారావు కటికి నరేష్ తదితరులు పాల్గొన్నారు

## రంగాపురం గ్రామంలో 'స్వచ్ఛదనం, పచ్చదనం'



**పెబ్బేరు ఆగస్టు05 సీ కే న్యూస్)** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం.. పచ్చదనం కార్యక్రమాన్ని పెబ్బేరు మండలం రంగాపురం గ్రామ పంచాయతీలో పంచాయతీ కార్యదర్శి రాకేష్ ఆద్వర్యంలో ప్రారంభించారు.సోమవారం జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి మొక్కలు నాటారు. అనంతరం సింగిల్ విండో డైరెక్టర్ పెద్దింటి చంద్రయ్య మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలన్నారు. మొక్కలు పచ్చదనంతో పాటు వ్యాధుల నుంచి మనల్ని కాపాడుతాయని, ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరిసరాలతో పాటు గ్రామాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం శివకుమారి,అంగన్వాడి కార్యకర్తలు,ఆశా కార్యకర్తలు, గ్రామ కాంగ్రెస్ అద్యక్షుడు చిన్నోడు,ఉపాధ్యక్షుడు దాది రాముడు,గొడుగు పెద్ద ఎల్లస్వామి,రాజశేఖర్,రాంపోగు ఆంజనేయులు,బేరికి లక్ష్మణ్, ఆటో బాలస్వామి, సంజీవ్ కుమార్,భాపన్ పల్లి రమేష్,దాది శేఖర్ తదితరులు పాల్గొన్నారు

## పత్రికా ప్రకటన : %=ఘజ% వివాహాది శుభకార్యాలకు, విహారయాత్రలకు బస్సులు అద్దె ప్రాతిపదికన ఇస్తుంది.



**సీకే న్యూస్, సికింద్రాబాద్ :** ప్రజలకు తెలియజేయునది ఏమనగా ఆగస్ట్ 5 తరువాత శ్రావణమాసం మొదలు కాబోతుంది. దాదాపు 14 ముహూర్త దినాలు ఉన్నాయి కొన్ని లక్షల పెళ్లిళ్లు జరగబోతున్నట్టు సమాచారం
%=ఘజ%, వివాహాది శుభకార్యాలకు, విహారయాత్రలకు బస్సులు అద్దె ప్రాతిపదికన ఇస్తుంది. %=ఘజ% బస్సులు తీసుకోవటం వలన కలిగే ప్రయోజనాలు
ప్రైవేటు వాహనాల కన్నా చవక ధరలలో ఇవ్వబడును
డ్రైవరుకు ఎలాంటి బత్తా కానీ %=ఘజ% కి ఎటువంటి డిపాజిట్ కానీ కట్టవలసిన అవసరం లేదు
సుశిక్షుతులైన డ్రైవర్లచే సురక్షితమైన ప్రయాణం.
ఈ సదుపాయాన్ని ప్రజలందరూ వినియోగించుకోవాలని విజ్ఞప్తి
వివరములు కొరకు ఈ క్రింది నుంబర్లకు కాల్ చేయండి
డిపో మేనేజర్ : 9959226147
అసిస్టెంట్ మేనేజర్: 9966961800
ఏడిసి:9908206031

## ఘనంగా ప్రారంభమైన - స్వచ్ఛ దనం పచ్చదనం కార్యక్రమం







**తల్లాడ ఆగష్టు 5 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛధనం-పచ్చదనం, కార్యక్రమం,తల్లాడ మండలం అంజనాపురం,తెలగవరం గ్రామాలలో, నిర్వహించారు కార్యక్రమంలో భాగంగా పరిసరాల పరిశుభ్రత పై అవగాహన కల్పించారు ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటి సంరక్షించే బాధ్యత తీసుకోవాలని ర్యాలీ నిర్వహించారు, ఈ కార్యక్రమంలో,తెలగవరం గ్రామ కార్యదర్శి, నరేందర్,, అంజనాపురం గ్రామ కార్యదర్శి, పానకాలరావు, ,స్కూల్ హెడ్మాస్టర్,పిల్లలు, గ్రామపంచాయతీ సిబ్బంది,ఆశా వర్కర్లు, అంగన్వాడి టీచర్లు ఆయాలు, గ్రామ ప్రజలు, భారీగా పాల్గొని విజయవంతం చేశారు.

CK NEWS చంద్రకాంత్ తెలుగు దినపత్రిక

## శ్రావణమాసం... వరలక్ష్మీ వ్రతం ఎప్పుడొచ్చింది.. ఏ రోజు ఏపూజ చేయాలి

ఆషాఢమాసం ... అమావాస్య.. ఆగస్టు4.. అంటే ఆరోజుతో ఆషాఢం అయిపోతోంది. ఆగస్టు 5 సోమవారం నుంచి శ్రావణం సందడి మొదలుకాబోతుంది. ఈ ఏడాది (2024)లో వరలక్ష్మీ వ్రతం ఎప్పుడు చేసుకోవాలి..శ్రావణ మంగళవారాలు ఎన్ని వారాలొచ్చాయో తెలుసుకుందాం . . .

చాంద్రమానాన్ని అనుసరించి శ్రావణ మాసం ఐదో నెల. ... అత్యంత పవిత్రమైనది శ్రావణమాసం. ఈ నెలలో పౌర్ణమినాడు చంద్రుడు శ్రవణం నక్షత్రంలో సంచరించడం వల్ల శ్రావణం అనే పేరొచ్చింది. శ్రీ మహాలక్ష్మికి అత్యంత ప్రీతిపాత్రమైన శ్రావణమాసం పూజలు, నోములు, వ్రతాలు, ఉపవాసాలతో శ్రావణం నెల మొత్తం భక్తితో నిండిపోతుంది. ఆషాఢంలో మొదలయ్యే శక్తి పూజకు కొనసాగింపుగా... శ్రావణంలో మరో రూపంలో అమ్మను ఆరాధిస్తారు. అంతేకాదు కలియుగదైవం శ్రీ వేంకటేశ్వరుడి జన్మ నక్షత్రం శ్రవణం..అందుకే ఈ మాసం అత్యంత విశిష్టమైనది అని భావిస్తారు. ఈ నెలలో చేసే చిన్న కార్యం అయినా అనంతమైన ఫలితాన్నిస్తుందంటారు పెద్దలు.

**శ్రావణ సోమవారాలు**

దక్షిణాయనంలో అత్యంత ఫలప్రదమైన నెలల్లో శ్రావణం ఒకటి. శివ, కేశవుల బేధం లేకుండా పూజించే మాసం ఇది. ఈ నెలలో సోమవారాలు పరమేశ్వరుడికి అత్యంత ప్రీతికరమైమనవి. సాధారణంగా శివయ్యకు సోమవారాలు ప్రత్యేకం...కార్తీకమాసం, శ్రావణం సోమవారాలు మరింత ప్రత్యేకం. ఈనెలలో సోమవారం రోజు రుద్రాభిషేకం, బిల్వార్చన చేస్తే అత్యంత శుభప్రదం అంటారు పండితులు. ఈ మాసంలో వచ్చే సోమవారాలలో పార్వతి దేవికి కుంకుమ పూజ చేస్తే ఐదోతనం కలకాలం నిలుస్తుందని విశ్వసిస్తారు.

**శ్రావణ మంగళవారాలు**

శ్రావణ మంగళవారాలు వివాహితులకు అత్యంత ప్రత్యేకం. కొత్తగా పెళ్లైన అమ్మాయిలు ఈ నెలలో మంగళగౌరీ వ్రతం చేసుకుంటే దాంపత్యంలో సుఖసంతోషాలుంటాయని...తామెప్పుడు సుమంగళిగా ఉంటామని విశ్వసిస్తారు. భక్తి శ్రద్ధలతో ఈ వ్రతాన్ని ఆచరించి శ్రావణమాసంలో వచ్చే మంగళవారాల రోజుల్లో ముత్తైదువులకు తాంబూలం సమర్పిస్తారు. శ్రీ కృష్ణుడు ద్రౌపదికి... నారదుడు... సావిత్రీదేవికి ఉపదేశించిన వ్రతం ఇది. కొన్ని ప్రాంతాల్లో పెళ్లికాని పిల్లలు కూడా ఈ వ్రతాన్ని ఆచరిస్తారు.

**శ్రావణ శుక్రవారం**

శ్రావణమాసంలో పౌర్ణమికి ముందు వచ్చే శుక్రవారం వరలక్ష్మీవ్రతం ఆచరిస్తారు. శ్రావణశుక్రవారం రోజు సిరుల తల్లిని పూజిస్తే అష్టైశ్వర్యాలు సిద్ధిస్తాయని, భోగభాగ్యాలు కలుగుతాయని, సుమంగళి యోగం కలుగుతుందని నమ్మకం. డబ్బు, భూమి, విజ్ఞానం, ప్రేమ, కీర్తి, సంతోషం, శాంతి, బలం...వీటిని అష్ట శక్తులని అష్టలక్ష్ములుగా పూజిస్తారు. ఈ శక్తులన్నీ సక్రమంగా ఉన్నప్పుడే ఆయురారోగ్య ఐశ్వర్యాలు కలుగుతాయి. శ్రీ మహాలక్ష్మికి అత్యంత ప్రీతికరమైన శుక్రవారం పూజిస్తే..ఇవన్నీ చేకూరుతాయని శ్రీసూక్తంలో ఉంది. అష్టలక్ష్ములలో ప్రత్యేకమైన వరలక్ష్మీదేవిని శ్రావణ శుక్రవారం రోజు ఆరాధిస్తారు..ప్రాంతాలను బట్టి ఆరాధించే పద్ధతులు మారినా...సకల శుభకరం వరలక్ష్మీ వ్రతం.

**శ్రావణ శనివారం**

శ్రీనివాసుడి జన్మ నక్షత్రం శ్రవణం కావడంతో...ఈ నెలలో వచ్చే శనివారాలు శ్రీ వేంకటేశ్వరుడికి మరింత ప్రీతిపాత్రం. ఈ రోజుల్లో వేంకటేశ్వరుడి ఆరాధన ఎంతో పుణ్యప్రదం. మీ ఇంటి ఇలవేల్పుని పూజించడం సర్వశుభాలను చేకూరుస్తుంది. శ్రావణ శనివారాలలో ఉపవాసం ఉండి శ్రీవేంకటేశ్వరస్వామి ఆరాధన, దేవాలయ ప్రదక్షిణలు చేస్తే కోరిన కోర్కెలు నెరవేరుతాయని భక్తుల విశ్వాసం.

# కంటి చూపును కాపాడే ఆహారాలు ఇవి..!

## చేపలు, కోడిగుడ్లు మంచివి

## క్యారెట్లు, పాలకూర, బాదం గింజలు తీసుకోవచ్చు

## వీటిల్లో కంటిని కాపాడే ఇంగ్రెడియంట్లు



సర్వేంద్రియానాం నయనం ప్రధానం. మన శరీరంలో కళ్లకు ప్రాధాన్యం ఎంతో ఉంటుంది. కావాల్సిన పోషకాలు అందేలా చూసుకుంటే చాలు.. కంటి చూపును జాగ్రత్తగా కాపాడుకోవచ్చు. అలాగే, కంటి నరాలపై ఒత్తిడి లేకుండా చూసుకోవాలి. మధుమేహం, బీపీ ఉన్న వారు వాటిని నియంత్రణలో పెట్టుకుని, పోషకాహారం అందించడం ద్వారా కంటిచూపు దెబ్బతినకుండా చూసుకోవచ్చు. పోషకాలంటే విటమిన్ ఏ, ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్స్ అందించాలి.

కంటి చూపు ఎందుకు తగ్గుతుంది? అనే దానికి వయసు పెరగడం ఒక కారణం. ఫోన్లు, కంప్యూటర్ల స్క్రీన్లను గంటల తరబడి చూస్తుంటే కంటికి విశ్రాంతి తగ్గి, నష్టం జరుగుతుంది. ఇవి కాకుండా ఒత్తిడి, పోషకాల లేమితోనూ కంటి చూపు మసకబారుతుంది.

**చేపలు**

కంటికి చేపలు ఎంతో మంచి చేస్తాయి. చేపల్లోనూ సాల్మన్ రకం మంచివి. వీటిల్లో ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్స్ పుష్కలంగా లభిస్తాయి. ఇవి ఆరోగ్యకరమైన కొవ్వులు. కనుక ఇవి చెడు కొవ్వులను తగ్గిస్తాయి. కళ్లు పొడిబారిపోకుండా, రెటీనాకు మేలు చేస్తాయి.

**బాదం గింజలు**

ఆల్మండ్స్ లో విటమిన్ ఈ తగినంత ఉంటుంది. ఇది కంటికి రక్షణనిస్తుంది. వయసు మీరడం వల్ల వచ్చే మాక్యులర్ డీజనరేషన్ నుంచి కాపాడుతుంది. అయితే, రోజులో బాదం గింజలను ఎక్కువ కాకుండా తీసుకోవాలి. అంటే ఒకేసారి మితిమీరి తినకూడదు.

**గుడ్లు**

కోడి గుడ్లలో విటమన్ ఏ, లూటిన్, జియాక్సాంతిన్, జింక్ ఉంటాయి. విటమిన్ ఏ కంటి కార్నియాకు ఎంతో అవసరం. కంటిలో కనిపించే ఉపరితలాన్ని కార్నియాగా పేర్కొంటారు. లూటిన్, జియాక్సాంతిన్ కంటికి సమస్యలు రాకుండా రక్షణనిస్తాయి. రెటీనా ఆరోగ్యానికి జింక్ సాయపడుతుంది.

లూటిన్, జియాక్సాంతిన్ ను మన శరీరం తయారు చేసుకోలేదు. పాలకూరలోనూ ఇవి లభిస్తాయి.

**క్యారెట్లు**

క్యారెట్లలోనూ విటమిన్ ఏ పుష్కలంగా లభిస్తుంది. పైన చెప్పుకున్న ప్రయోజనాలకు అదనంగా, ఇన్ఫెక్షన్ల నుంచి కూడా విటమిన్ ఏ రక్షణనిస్తుంది.




# ఇలా చేస్తే.. జీర్ణక్రియకు తిరుగుండదు!

నేడు మారిన జీవనశైలి వల్ల ఎంతో మంది జీర్ణ సంబంధిత సమస్యలను ఎదుర్కొంటున్నారు. మన జీర్ణ వ్యవస్థ శరీరానికి కావాల్సిన ముఖ్యమైన పోషకాలను సంగ్రహిస్తుంది. వ్యర్థాలను తొలగిస్తుంది. నోటి నుంచి పేగుల వరకు ఈ వ్యవస్థకు ఎంతో ప్రాధాన్యం ఉంది. కడుపులో అసౌకర్యం, జీర్ణ సమస్యలతో తిన్నది వంటికి కూడా పట్టదు. బరువు తగ్గుతారు. ఈ సమస్యల నుంచి బయట పడేందుకు, జీర్ణశక్తిని పెంచుకునే ఉపాయాలు ఉన్నాయి.

**బాదం గింజలు**

బాదం గింజల్లో మంచి పోషకాలు ఉంటాయని తెలిసిందే. విటమిన్ ఈ, మెగ్నీషియం, మాంగనీస్, కాపర్, ప్రొటీన్, ముఖ్యమైన కెమికల్స్, ఫ్లావనాయిడ్, మినరల్స్ ఉంటాయి. మంచి కొలెస్ట్రాల్ కు కారణమవుతుంది. చెడు కొలెస్ట్రాల్, రక్తపోటును తగ్గిస్తుంది. దీంతో గుండె కు కూడా రక్షణ ఏర్పడుతుంది. అమెరికన్ జర్నల్ ఆఫ్ క్లినికల్ నూట్రిషన్ లో ప్రచురితమైన తాజా అధ్యయనం ఫలితాల ప్రకారం.. ప్రతి రోజూ బాదం తినడం వల్ల బ్యుటిరేట్ సింథసిస్ ప్రక్రియ మెరుగుపడుతుందని తెలిసింది. ఇది షార్ట్ చైన్ ఫ్యాటీ యాసిడ్. దీనివల్ల పేగుల ఆరోగ్యం బలపడుతుంది. పైగా బాదంలో ఉండే ఫైబర్ కూడా జీర్ణవ్యవస్థకు మంచి చేస్తుంది.

**నిమ్మరసం కలిపిన నీరు**

మనలో ఎక్కువ మందికి ఉదయం నిద్ర లేవగానే టీ లేదా కాఫీ తాగే అలవాటు ఉంటుంది. కానీ దీనికి బదులు నిమ్మరసం కలిపిన నీరు తాగి చూడండి. ఇది జీర్ణ వ్యవస్థకు ప్రేరణనిస్తుంది. కడుపుబ్బరం, కడుపులో మంట నుంచి ఉపశమనం లభిస్తుంది. ఎందుకంటే నిమ్మరసం కడుపులోకి వెళ్లిన తర్వాత అక్కడి నుంచి టాక్సిన్లను బయటకు పంపిస్తుంది. నిమ్మలో ఉండే అసిడిటీ జీర్ణ రసాలను ఉత్పత్తయ్యేలా చేస్తుంది. దీంతో తీసుకున్న ఆహారం కూడా చక్కగా జీర్ణమవుతుంది.

**వ్యాయామం**

ఉదయం వేళ వ్యాయామం మరో ముఖ్యమైన అంశం. స్ట్రెచింగ్ వ్యాయామాలు చేయాలి. యోగా చేసుకోవచ్చు. రక్త ప్రసరణ పెరిగేలా వేగంగా నడవడం, ఏరోబిక్ వ్యాయామాలు, లేదంటే కాళ్లూ, చేతులను కదిలించేవి అయినా చేసుకోవచ్చు. దీనివల్ల కూడా జీర్ణశక్తి బలపడుతుంది. ముక్కు ద్వారా దీర్ఘ శ్వాస తీసుకుని నోటి ద్వారా విడుదల చేసేదీ అనుసరించొచ్చు.

# పిక్ టాక్ : అందాల శ్రద్ద విందుతో దాస్



సిద్దు ఫ్రమ్ సికాకుళం సినిమాతో 15 ఏళ్ల క్రితం ఇండస్ట్రీకి పరిచయం అయిన ముద్దుగుమ్మ శ్రద్దా దాస్. అందం విషయంలో చాలా మంది స్టార్ హీరోయిన్స్ ఈమె ముందు దిగదుడుపే అనడంలో సందేహం లేదు. అందాల ఆరబోత చేయడంలో ఈమె ముందు మరెవ్వరు నిలువరు. అయినా కూడా కాలం కలిసి రాలేదు. ఎంతటి అందాల ఆరబోత చేసినా, ఎంతగా కష్టపడ్డా కూడా సినిమాల్లో ఈ అమ్మడికి దక్కుతున్న ఆఫర్లు అరాకొర మాత్రమే. లక్కీగా తన అందం తో, అందాల ఆరబోత ఫోటోలతో ఏకంగా 15 ఏళ్లు ఇండస్ట్రీలో కొనసాగుతూనే వస్తుంది. ఆకట్టుకునే అందంతో పాటు అలరించే ఫిజిక్ ఈ అమ్మడి సొంతం అని మరోసారి నిరూపితం అయ్యింది.

%యాశ్రీంశీ =ఘుం% - యానిమల్ చూశాక.. రానా నాయుడుపై రానా వ్యూ ఇదీ!

తాజా ఫోటో షూట్ లో అందాల ముద్దుగుమ్మ శ్రద్దా దాస్ ఆకట్టుకుంది. క్లోజప్ లో క్లీవేజ్ షో చేస్తూ వావ్ అనిపించింది. కవ్వించే చూపులతో అదరగొడుతుంది. అందాలను శ్రద్దగా ఫోటో షూట్ ద్వారా నెటిజన్స్ కు అందించడం ఈ అమ్మడికే సాధ్యం అంటూ మరోసారి ఈ ఫోటోలు నిరూపించాయి అంటూ నెటిజన్స్ మరియు ఈ అమ్మడి అభిమానులు మాట్లాడుకుంటున్నారు. నెట్టింట తెగ సందడి చేస్తున్న ఈ ఫోటోలు చూసి చాలా మంది ఇంతటి అందగత్తెకు రావాల్సిన ఆఫర్లు రావడం లేదు, దక్కాల్సిన గుర్తింపు దక్కడం లేదు అంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నెట్టింట ప్రస్తుతం సందడి చేస్తున్న ఈ ఫోటోలను మీరు ఒక లుక్కేయండి.

ఇప్పటికి కూడా ఐటం సాంగ్స్ తో పాటు సినిమాలో కీలక పాత్రలకు మరియు వెబ్ సిరీస్ లకు ఈ అమ్మడిని సంప్రదిస్తున్న వారు చాలా మంది ఉన్నారు.

## అద్భుత మైన లుక్స్



## అందాల' రాశి' సౌందర్య లహరి



## 1600 కోట్ల ఖరీదైన భవంతిని కొన్న స్టార్ కపుల్



స్టార్ కపుల్ డ్రీమ్ హౌస్ డీల్ ఇప్పుడు ఇంటా బయటా సంచలనంగా మారింది. ఈ విలాసాల ఇంటి ఖరీదు రూ.1600 కోట్లు పైమాటే. ఇంత ఖరీదైన ఇల్లు ఇంతకీ ఏ దేశంలో ఉంది? అంటే.. అమెరికాలోని లాస్ ఏంజెల్స్ లో. ఇంతకీ ప్రాపర్టీని కొనుగోలు చేసిన స్టార్ కపుల్ ఎవరు? అని అడిగేస్తే.. పాపులర్ హాలీవుడ్ స్టార్లు బియాన్స్ - జే-జెడ్ గురించే ఇదంతా. ఇటీవలే సదరు %యా%-లిస్టర్ జంట 40000 చదరపు అడుగుల భవనం కొనుగోలు కోసం 200 మిలియన్ డాలర్లు వెచ్చించిందని అమెరికన్ మీడియాలో కథనాలొస్తున్నాయి. ఫ్రిట్జ్ కెర్ ప్రైజ్-విన్నింగ్ ఆర్కిటెక్ట్ టాడావో రూపొందించిన సమకాలీన కాంక్రీట్ భవనం పసిఫిక్ మహాసముద్రం ఎదురుగా ఉంది. అలాగే అమ్మకందారులైన ఆర్ట్ కలెక్టర్ బిల్ మరియా బెల్ లకు అనువైన భారీ స్థలాలు ఉన్నచోట ఈ ఇల్లు ఉందని హాలీవుడ్ మీడియా %ఒప్గీ% తెలిపింది.

40 వేల చదరపు అడుగుల నివాసాన్ని లాస్ ఏంజిల్స్ కు చెందిన డిజైన్ సంస్థ %ఔన్%తో టాడావో ఆండో రూపొందించారు. మీడియా నివేదికల ప్రకారం.. ఈ ఇంటిని నిశ్శబ్దంగా 295 మిలియన్ల డాలర్లకు అమ్మాలని యజమానులు భావించినట్టు తెలిసింది. అయితే ఈ డీల్ 2000 మిలియన్ డాలర్లు (1641 కోట్లు)కు పూర్తయింది. ఈ డీల్ కాలిఫోర్నియాలో ఇప్పటివరకు విక్రయించబడిన అత్యంత ఖరీదైన డీల్ అని తెలుస్తోంది. ఆస్తి రికార్డుల ప్రకారం %ఖ.నా%.లో విక్రయించబడిన రెండవ అత్యంత ఖరీదైన నివాస ఆస్తి. మరొక మాలిబు ఎస్టేట్ గోల్డెన్ స్టేట్ అత్యంత ఖరీదైన గృహంగా 177 మిలియన్ డాలర్ల రికార్డును కలిగి ఉంది. ఇతర రికార్డుల ప్రకారం బిలియనీర్ కెన్ గ్రిఫిన్ కు 2019లో న్యూయార్క్ పెంట్ హౌస్ ను 238 మిలియన్ డాలర్లకు విక్రయించడం అత్యంత ఖరీదైన డీల్. %ఖ.నా%. వెస్ట్ సైడ్ ఎస్టేట్ ఏజెన్సీకి చెందిన కర్ట్ రాప్పపోర్ట్ ఈ జాబితాలో ఉన్నారు. అలాగే కాలిఫోర్నియా రాష్ట్రంలోని అత్యంత ఖరీదైన ఇల్లుగా రికార్డుల్లో ఉన్న అనేక ఆస్తులు పోటీ పడ్డాయి. కానీ వేలంలో 200 మిలియన్ డాలర్ల మార్కుకు తగ్గాయి. ఉదాహరణకు ది వన్ అపారమైన బెల్ ఎయిర్ ఎస్టేట్ దాదాపు 300 మిలియన్ డాలర్లతో డీల్ ప్రారంభమైంది. నిర్మాణ సమయంలో ఇంకా ఎక్కువ ఖర్చు చేసారు. అయితే ప్రాజెక్ట్ బస్ట్ అయిన తర్వాత వేలంలో సగం కంటే తక్కువకు విక్రయించారని హాలీవుడ్ మీడియా పేర్కొంది.